కూలిన పురాతన మిద్దె ఇల్లు

- మహిళకు గాయాలు

- 8లో



కుప్పకూలిన మిద్దె ఇల్లు

పోలీసు వలయంలో రాజయ్యపేట

భారీ ఎత్తున బలగాల మోహరింపు

- సివిల్‌తోపాటు ఏఆర్ పోలీసుల కవాతు
- బయట వ్యక్తుల రాకపోకలపై ఆరా
- ఆందోళనకారులు మరోసారి రోడ్డెక్కితే ఉపేక్షించకూడదని ఆదేశాలు?



రాజయ్యపేటలో సివిల్, ఏఆర్ పోలీసుల కవాతు

నక్కపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటును వ్యతిరేకిస్తూ రాజయ్యపేట కేంద్రంగా గత కొద్ది రోజులుగా జరుగుతున్న పరిణామాలతో పోలీసు శాఖ అప్రమత్తమైంది. శాంతియుత ధర్నాకు అనుమతిస్తే, ఈ నెల 12వ తేదీన ఊహించని రీతిలో చట్టవిరుద్ధంగా నక్కపల్లి వద్ద జాతీయ రహదారిని సుమారు నాలుగు గంటలపాటు దిగ్బంధించడాన్ని తీవ్రంగా పరిగణించింది. కిలోమీటర్ల మేర వందలాది వాహనాలు నిలిచిపోవడం, వేలాది మంది ప్రయాణికులు ఇబ్బంది పడడం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఇందుకు కొంతమేర స్థానిక పోలీసుల వైఫల్యంగా భావించిన ఉన్నతాధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఆయా గ్రామాల్లో మూడు రోజుల నుంచి పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు. సివిల్ పోలీసులతోపాటు ఏఆర్ పోలీసులు కవాతు నిర్వహిస్తున్నారు. బల్క్‌డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా ఆందోళన చేసేవారు ఇకపై గీతదాటితే చర్యలు తీసుకోవాలని, మొన్నటిలా మరోసారి రోడ్డెక్కితే ఉపేక్షించకూడదని పోలీస్ ఉన్నతాధికారులు స్పష్టమైన ఆదేశాలు జారీచేశారు. ఇందులో భాగంగా సుమారు 900 మంది సివిల్ పోలీసులు, మరో 100 మంది ఏఆర్ పోలీసులను రాజయ్యపేట, డీఎల్‌పురం, చందనాడ గ్రామాల్లో మోహరించి కవాతు నిర్వహిస్తున్నారు. బయట వ్యక్తులు ఎవరైనా ఈ గ్రామాలకు వస్తే ప్రశ్నిస్తున్నారు. ఆధార్ కార్డులను పరిశీలిస్తున్నారు. అనుమతి లేకుండా స్థానికేతరులను ఈ గ్రామాల్లోకి రానివ్వడం లేదు. జిల్లా కలెక్టర్ రాజయ్యపేట వచ్చి, ఆందోళనకారులతో సమావేశం అయ్యే వరకు ఇక్కడ పోలీసు బందోబస్తు కొనసాగుతుందని చెబుతున్నారు. బల్క్‌డ్రగ్ పార్కు పనులు జరుగుతున్న ప్రాంతంలో కూడా పోలీసు పహారా కొనసాగుతున్నది. ఎస్పీ తుహిన్ సిన్హా ఇక్కడ పరిస్థితులపై ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు.

రాజయ్యపేటకు త్వరలో కలెక్టర్

- నిరసనకారులు శాంతియుతంగా సమస్యలు, అభ్యంతరాలు చెప్పుకోవచ్చు
- అన్నింటినీ ప్రభుత్వానికి నివేదిస్తాం
- బయట వారి ప్రేరణతో చట్టాలను అతిక్రమించొద్దు
- జాతీయ రహదారిని దిగ్బంధించడం సరైన చర్య కాదు
- పోరాటాలు హింసాత్మకంగా మారకుండా ఆయా గ్రామాల్లో పోలీసు బలగాల మోహరింపు
- 'ఆంధ్రజ్యోతి'తో ఎస్పీ తుహిన్ సిన్హా



తుహిన్ సిన్హా, ఎస్పీ

అనకాపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటు విషయంపై రాజయ్యపేట ప్రాంత ప్రజల అభ్యంతరాలు, వారి సమస్యలను వినేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అయితే శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా సమస్యలు చెప్పుకోవాలని ఎస్పీ తుహిన్ సిన్హా అన్నారు. బల్క్‌డ్రగ్ పార్కు వద్దంటూ నక్కపల్లి మండలం రాజయ్యపేట కేంద్రంగా గత కొద్ది రోజుల నుంచి సంభవిస్తున్న పరిణామాలపై బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి' ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. కలెక్టర్ త్వరలో రాజయ్యపేట వెళ్లి, ఆందోళనకారుల సమస్యలు, డిమాండ్లను తెలుసుకుని ప్రభుత్వానికి నివేదిస్తామని చెప్పారు. ఒక సమస్యపై స్థానికులు పోరాటం చేయడంలో అర్థం వుంటుందని, కానీ బయట వ్యక్తుల ప్రేరణతో చట్టాలను అతిక్రమించి వ్యవహరించడం ... మిగతా 8వ పేజీలో

మళ్లీ యూరియా కష్టాలు

దుకాణాల వద్ద రైతుల పడిగాపులు, తోపులాట

- పోలీసుల జోక్యంతో సర్దుబాటు
- అయినాసరే అందరికీ అందని నత్రజని ఎరువు
- చివరి విడత యూరియా వేయడానికి సమయం మించిపోతుందని అన్నదాతల ఆందోళన



యూరియా కోసం చోడవరంలో మనగ్రోమోర్ కేంద్రం వద్దకు వచ్చిన రైతులు

చోడవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): **ఖరీఫ్ సీజన్ ముగింపు దశలో కూడా రైతులకు యూరియా కష్టాలు తొలగలేదు. వరిపైరు పొట్ట దశకు రావడంతో చివరి విడత యూరియా చల్లేందుకు ఎరువుల దుకాణాల బాటపట్టారు. వచ్చిన ఎరువుకన్నా అవసరం అధికంగా వుండడంతో రైతులు ఆందోళన చెందారు. షాపుల ముందు క్యూ కట్టారు. ఒక దశలో తోపులాట సైతం చోటుచేసుకుంది. పోలీసులు రంగంలోకి దిగి పరిస్థితిని అదుపు చేయాల్సి వచ్చింది.**

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌లో రైతులకు అవసరమైన సమయంలో తగినంత యూరియా సరఫరా కాలేదు. దీంతో ప్రైవేటు దుకాణాలు, మన గ్రోమోర్ కేంద్రాలు, పీఏసీఎస్‌ల చుట్టూ రైతులు ప్రదక్షిణాలు చేయాల్సి వచ్చింది. యూరియా లోడు రాకముందే ఆయాచోట్ల బారులు తీరారు. ఎరువులను దుకాణంలోకి దించకుండా నేరుగా లారీ నుంచే రైతులకు పంపిణీ చేశారు. పొలాలను దమ్ము పట్టిన సమయంలో, వరినాట్లు వేసిన తరువాత యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వరి పొలానికి అవసరమైన సమయంలో యూరియా వేయలేకపోయామని అప్పట్లో పలువురు రైతులు వాపోయారు. కానీ అధికారుల వివరణ మరోలా వుంది. మిగిలిన ఎరువులతో పోలిస్తే యూరియా ధర తక్కువ కావడంతో రైతులు మోతాదుకు మించి వినియోగిస్తున్నారని, అందువల్లనే కొంతమందికి సకాలంలో అందలేని చెబుతున్నారు. కాగా ఇప్పుడు వరి పైరు పొట్ట దశకు చేరింది. చివరి విడత యూరియా వేయాల్సిన సమయం ఆసన్నమైంది. దీంతో రైతులు యూరియా కోసం ఎరువుల దుకాణాల బాటపట్టారు. గత అనుభవాలు పునరావృతం కాకుండా రైతులకు మూడో విడత సరిపడ యూరియాను ముందుగానే రప్పించడంలో అధికారులు విఫలం అయ్యారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. గురువారం చోడవరంలోని మన గ్రోమోర్ కేంద్రానికి 12 టన్నుల యూరియా వచ్చినట్టు తెలియడంతో చుట్టుపక్కల గ్రామాలకు చెందిన రైతులు వచ్చి బారులు తీరారు. దీంతో తోపులాట చోటుచేసుకుంది. పోలీసులు వచ్చి రైతులను క్యూలో నిల్చోబెట్టి యూరియా విక్రయాలు నిర్వహించారు. చోడవరంతోపాటు బుచ్చెయ్యపేట, చీడికాడ, కె.కోటపాడు మండలాల నుంచి కూడా రైతులు ఇక్కడకు రావడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. వచ్చే వారం అన్ని దుకాణాలకు యూరియా వచ్చే అవకాశం ఉందని, అంతవరకు ఓపిక పట్టాలని వ్యవసాయ శాఖ అధికారులు అంటున్నారు.


మద్యం విక్రయాల్లో పారదర్శకత

నకిలీల అడ్డుకట్టకు ప్రభుత్వం పటిష్ఠ చర్యలు

- అందుబాటులోకి 'ఎక్సైజ్ సురక్షా' యాప్
- మద్యం బాటిల్‌ను స్కాన్ చేసిన తరువాతే విక్రయం
- ఎక్కడ, ఎప్పుడు తయారైంది, బ్యాచ్ నంబరుతో సహా మొబైల్ స్క్రీన్‌పై ప్రత్యక్షం
- వాయిస్ ఓవర్ ప్రకటన వచ్చేలా ఏర్పాట్లు



ఎక్సైజ్ సురక్షా యాప్‌తో మద్యం సీసాపై బార్‌కోడ్‌ను స్కాన్ చేస్తున్న సిబ్బంది



ఏపీఎస్‌బీసీఎల్ సరఫరా చేసిన మద్యం అంటూ ఫోన్ స్క్రీన్‌పై వచ్చిన సందేశం

నర్సీపట్నం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ములకలచెరువు నకిలీ మద్యం ఉదంతం రాష్ట్ర వ్యాప్తంగా కలకలం సృష్టించిన తర్వాత కూటమి ప్రభుత్వం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకున్నది. కల్తీ మద్యానికి చోటివ్వకుండా, దుకాణాల్లో ఎంఆర్‌పీ కంటే ఎక్కువకు విక్రయించకుండా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పటిష్ఠ చర్యలు చేపట్టింది. బెల్టు దుకాణాల విషయంలో కఠిన వ్యవహరించాలని ఎక్సైజ్ శాఖ అధికారులను ఆదేశించింది. ముఖ్యంగా నకిలీ మద్యానికి చెక్ పెట్టడానికి 'ఎక్సైజ్ సురక్షా యాప్'ని అందుబాటులోకి తీసుకువచ్చింది. వైన్ షాపులో మద్యం విక్రయించే సమయంలో మద్యం సీసా మూతపై వుండే హెచ్‌ఈఏఎల్ అనే స్టిక్కర్‌ను తప్పనిసరిగా స్కాన్ చేయాలి. ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ అధికారులకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. దీంతో జిల్లాలోని అన్ని మద్యం షాపుల్లో సిబ్బంది గురువారం ఉదయం నుంచే 'ఎక్సైజ్ సురక్షా యాప్'తో మద్యం సీసాలను స్కాన్ చేసి విక్రయిస్తున్నారని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ సూపరింటెండెంట్ సుధీర్ 'ఆంధ్రజ్యోతి'కి చెప్పారు. ఒకటి, రెండు షాపుల్లో సాంకేతిక సమస్య తలెత్తిందని తెలిపారు. శుక్రవారం నుంచి మరో అడుగు ముందుకు వేసి, 'ఎక్సైజ్ సురక్షా యాప్'తో స్కాన్ చేసిన తర్వాత వాయిస్ ఓవర్ ప్రకటన వచ్చే విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు తెలిపారు.

కాగా మందుబాబులు తాము కొనుగోలు చేసింది ఏపీఎస్‌బీసీఎల్ సరఫరా చేసిన మద్యమా?లేకపోతే నకిలీ మద్యమా? అన్నది కూడా తెలుసుకునే వెసులుబాటు వుంది. ఆండ్రాయిడ్ ఫోన్‌లో గూగుల్ ప్లే స్టోర్ నుంచి 'ఎక్సైజ్ సురక్షా' అనే యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకోవాలి. మద్యం సీసా మూత మీద అతికించి ఉన్న క్యూఆర్ కోడ్‌ని ఈ యాప్ సాయంతో స్కాన్ చేస్తే.. ఈ మద్యం ఎక్కడ తయారైంది, ఎప్పుడు తయారైంది, బ్యాచ్ నంబరు వంటి వివరాలు కనిపిస్తాయి. స్కాన్ చేసిన తర్వాత 'నాట్ ఫౌండ్' అని ... మిగతా 8వ పేజీలో

చకచకా రోడ్డు పనులు



మామిడిపాలెం జంక్షన్ వద్ద సిమెంట్ కాంక్రీట్ రోడ్డు వేస్తున్న దృశ్యం

అనకాపల్లి- వెంకన్నపాలెం మధ్య రూ.4 కోట్లతో అభివృద్ధి

- అధ్వానంగా ఉన్నచోట సీసీ రోడ్డు
- వచ్చే నెలాఖరుకు పనులు పూర్తి
- తొలగనున్న ప్రయాణికుల కష్టాలు

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

అనకాపల్లి నుంచి తుమ్మపాల, బవులువాడ, మామిడిపాలెం మీదుగా చోడవరం మండలం వెంకన్నపాలెం వరకు ఆర్‌అండ్‌బీ రోడ్డు అభివృద్ధి పనులు చకచకా సాగుతున్నాయి. సుమారు నాలుగు కోట్ల రూపాయలతో చేపట్టిన ఈ పనులు వచ్చే నెలాఖరునాటికి పూర్తవుతాయని అధికారులు చెబుతున్నారు.

అనకాపల్లి నుంచి తుమ్మపాల మీదుగా వెంకన్నపాలెం వెళ్లే రహదారిపై వాహనాల రద్దీ అధికంగా వుంటుంది. చోడవరం, వడ్డాది, మాడుగుల, పాడేరు ప్రాంతాలకు ఈ మార్గంలోనే రాకపోకలు సాగిస్తుంటారు. ఇంకా అనకాపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వున్న రాయి క్వారీలు, స్టోన్ క్రషర్ల నుంచి భారీ వాహనాలు ఈ రోడ్డు మీదుగానే వెళుతుంటాయి. దీంతో రహదారిపై వాహనాల తాకిడి పెరిగి ఏటా నిర్వహణ పనులు చేపట్టాల్సి వస్తున్నది. కానీ ఐదేళ్లపాటు అధికారంలో వున్న వైసీపీ పాలకులు ఒక్క ఏడాది కూడా ఈ రోడ్డుకు నిర్వహణ పనులు చేపట్టలేదు. దీంతో రహదారి పలుచోట్ల ఛిద్రమై, గోతులు ఏర్పడ్డాయి. ఇవి క్రమేపీ పెద్దవై కుంటలు మాదిరిగా తయారయ్యాయి. రాళ్లు లేచిపోయి, గోతులతో నిండిన రహదారిలో ప్రయాణించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వైసీపీ అధికారంలో వున్నప్పుడు తుమ్మపాల నుంచి వెంకన్నపాలెం వరకు రోడ్డు అభివృద్ధికి ఎన్‌డీబీ నిధులు రూ.15.5 కోట్లు మంజూరైనట్టు నాటి పాలకులు ప్రకటించారు. కానీ పనులు మాత్రం మొదలుకాలేదు. కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత అనకాపల్లి ఎంపీ సీఎం రమేశ్, ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ ఈ రోడ్డు దుస్థితిపై ఆర్‌అండ్‌బీ అధికారులతో సమీక్ష జరిపారు. అనంతరం ఉన్నతాధికారులతో మాట్లాడి ఎన్‌డీబీ నిధులు రూ.4 కోట్లు మంజూరు చేయించారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన తరువాత రెండు వారాల కిందట కాంట్రాక్టర్ రోడ్డు అభివృద్ధి పనులు మొదలుపెట్టారు. తుమ్మపాల నుంచి దర్జీనగర్ మీదుగా మామిడిపాలెం జంక్షన్ వరకు సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. మామిడిపాలెం జంక్షన్-గంధవరం మధ్య ఇంతవరకు ఐదున్నర మీటర్ల వెడల్పు ఉన్న రోడ్డును ఏడు మీటర్లకు విస్తరించి బీటీ లేయర్ వేయనున్నారు. వారం క్రితం వరకు అడపాదడపా వర్షాలు కురవడంతో రోడ్డు అభివృద్ధి పనులకు ఆటంకం ఏర్పడింది. ఇప్పుడు వర్షాలు పడకపోవడంతో పనులు వేగం పుంజుకున్నాయి. సిమెంట్ రోడ్డు వేసినచోట ఇరువైపులా అంచులను మట్టితో కప్పేస్తున్నారు. నవంబరు నెలాఖరునాటికి పనులు పూర్తవుతాయని ఆర్అండ్‌బీ డీఈఈ ప్రభు తెలిపారు. తొలుత రహదారి బాగా దెబ్బతిన్నచోట్ల అభివృద్ధి పనులు చేస్తున్నామని, పరిపాలనాపరమైన ఆమోదం లభించిన వెంటన ఈ రహదారిలో మిగిలినచోట్ల కూడా పనులు చేపడతామని ఆయన చెప్పారు.



సబ్బవరం వద్ద మొదలైన హైవే నిర్మాణ పనులు

షీలానగర్-సబ్బవరం హైవేకు పచ్చజెండా

కర్నూలు నుంచి వర్చువల్‌గా శంకుస్థాపన చేసిన మోదీ

- రూ.960 కోట్లు మంజూరు
- ఇప్పటికే పనులు మొదలు
- సరుకు రవాణా వాహనాలు నేరుగా పోర్టుకు వెళ్లేందుకు ఉపయుక్తం
- విశాఖపై కాస్త తగ్గనున్న ట్రాఫిక్ ఒత్తిడి
- వాల్తేరు డివిజన్‌లో పూర్తయిన రైల్వే లైన్లను జాతికి అంకితం చేసిన నరేంద్ర మోదీ

విశాఖపట్నం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నగర పరిధిలోని షీలానగర్ నుంచి అనకాపల్లి జిల్లా సబ్బవరం వరకూ ఆరు వరుసల జాతీయ రహదారి నిర్మాణానికి ప్రధాని నరేంద్రమోదీ గురువారం కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా శంకుస్థాపన చేశారు. విశాఖపట్నం పోర్టుకు వచ్చే వాహనాల వల్ల ప్రమాదాలతో పాటు ఇబ్బందులు కూడా ఎదురవుతున్న నేపథ్యంలో సరకు రవాణాకు ఉపయోగపడేలా ... మిగతా 8వ పేజీలో

సచివాలయాలపై దృష్టి

పాలనను గాడిలో పెట్టేందుకు మండలానికొక డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారి నియామకం

- సీనియర్ అసిస్టెంట్లకు డిప్యూటీ ఎంపీడీవోలుగా పదోన్నతులు కల్పించేందుకు ప్రతిపాదనలు
- సుమారు 50 మందితో జాబితా



విశాఖపట్నం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పాలనాపరంగా గ్రామ సచివాలయాలను గాడిలో పెట్టేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు తీసుకువస్తోంది. దీనిలో భాగంగా సచివాలయాలపై పర్యవేక్షణ కోసం మండలానికి ఒక డిప్యూటీ ఎంపీడీవోను నియమించనున్నది. గత ప్రభుత్వం ఏర్పాటుచేసిన సచివాలయాల వ్యవస్థలో జవాబుదారీతనం లేదనే వాదన ఉంది. దీనిని పరిగణనలోకి తీసుకుని కూటమి ప్రభుత్వం సచివాలయాలను సరిదిద్దే కార్యక్రమానికి నడుంబిగించింది. సచివాలయాల్లో మిగులు సిబ్బందిని ఇతర విభాగాలకు పంపింది. ఇంకా రేషనలైజేషన్ ద్వారా కొన్ని విభాగాలకు చెందిన కార్యదర్శులకు రెండేసి సచివాలయాల్లో బాధ్యతలు అప్పగించారు. అర్హత మేరకు డిజిటల్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించారు. అయినా సచివాలయాలపై అనేక విమర్శలు, ఆరోపణలు వస్తున్నాయి. కొంతమంది కార్యదర్శులు, సర్వేయర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. వీఆర్వోలు, సర్వేయర్లు ఎక్కువ సమయం తహశీల్దారు కార్యాలయాల్లోనే ఉంటున్నారనే ... మిగతా 8వ పేజీలో



ఖండివరం వరి పొలాల్లో రైతులతో మాట్లాడుతున్న శాస్త్రవేత్తలు

వరిపై పలు రకాల తెగుళ్లు

- క్షేత్రస్థాయి పర్యటనలో గుర్తించిన శాస్త్రవేత్తలు
- వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచన

చీడికాడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అప్పలరాజుపురం, ఖండివరం, శిరిజాం, జైతవరం గ్రామాల్లో వరి పొలాలను గురువారం బుచ్చెయ్యపేట మండలం కొండెంపూడిలోని కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, అనకాపల్లి డీఆర్‌సీ అధికారి పరిశీలించారు. వరి పైరుకు పలు రకాల తెగుళ్లు సోకినట్టు, పోషకాలు లోపించినట్టు గుర్తించి, వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. ముఖ్యంగా సుడిదోమ, ఆకుముడత, పొడతెగులు, పొటాష్ లోపం గుర్తించామని తెలిపారు. ఆకుముడత పురుగు నివారణకు కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50ఎస్‌పీ ... మిగతా 8వ పేజీలో

రోడ్డు విస్తరణ పనుల పరిశీలన



కొండకర్ల జంక్షన్ వద్ద రోడ్డు విస్తరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయకుమార్

అచ్యుతాపురం రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): అచ్యుతాపురం-అనకాపల్లి రోడ్డు విస్తరణ పనులను గురువారం ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ పరిశీలించారు. కొండకర్ల జంక్షన్ వద్ద కల్వర్టు పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తమకు తెలియజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ బి.శ్యామ్, జనసేన నాయకులు సనివాడ సంతోష్, వడిశల సన్యాసినాయుడు, గ్రామ నాయకులు కోట్ని శివ, అధికారులు పాల్గొన్నారు.

అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవ పోస్టర్ విడుదల



అభయాంజనేయ ద్వితీయ వార్షికోత్సవ పోస్టర్‌ని విడుదల చేసిన ప్రగడ నాగేశ్వరరావు

అచ్యుతాపురం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కొండకర్ల అందలాపల్లిలో ఈనెల 18న జరిగే ఆంజనేయస్వామి ద్వితీయ వార్షికోత్సవ వాల్‌పోస్టర్‌ని గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డ్రీమ్స్ నాయుడు, కె వెంకునాయుడు, దాసరి నర్సింగరావు, బొద్దపు సుధాకర్, సబ్బి శ్రీను, కె.సన్యాసిరావు, మహేంద్ర, అప్పలరాజు, బాగ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

లాలంకోడూరు తాత్కాలిక సర్పంచ్‌గా సర్వలక్ష్మి



తాత్కాలిక సర్పంచ్ సర్వలక్ష్మి, వార్డుల సభ్యులతో డీఎల్‌పీవో మూర్తి, ఈవోపీఆర్డీ రాజు

రాంబిల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని లాలంకోడూరు పంచాయతీ తాత్కాలిక సర్పంచ్‌గా లాలం సర్వలక్ష్మిని వార్డుల సభ్యులు గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పంచాయతీ సర్పంచ్‌గా ఉన్న లాలం రమణమూర్తి మృతి చెందడంతో ఉప సర్పంచ్‌గా ఉన్న రుత్తల గుణాకర్‌ను తాత్కాలిక సర్పంచ్‌గా నియమించారు. ఇటీవల వార్డుల సభ్యులు గుణాకర్‌ను అవిశ్వాస తీర్మానం పెట్టి తొలగించారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం నర్సీపట్నం డీఎల్‌పీవో మూర్తి ఆధ్వర్యంలో వార్డుల సభ్యులు లాలం సర్వలక్ష్మిని తాత్కాలిక సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆ ఎన్నికకు సంబంధించి రిపోర్టును జిల్లా ఉన్నతాధికారులకు నివేదించడం జరుగుతుందని డీఎల్‌పీవో మూర్తి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ రాజు, పంచాయతీ సెక్రటరీ సంతోష్, మాజీ సర్పంచ్ లాలం రమేష్‌నాయుడు, మాజీ ఉపసర్పంచ్ లాలం పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

'ఆధ్యాత్మిక చింతనతో ఆత్మశాంతి'



ప్రొఫెసర్ రాఘవరావును సత్కరించిన భక్తులు

మునగపాక, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక చింతనతో ఆత్మశాంతి లభిస్తుందని ప్రొఫెసర్ రాఘవరావు అన్నారు. మండలంలో వాడ్రాపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఆధ్యాత్మిక ప్రవచనాలను ఆయన చెప్పారు. ఆధ్యాత్మికంగా చేస్తున్న సేవలకు గాను రాఘవరావును ఘనంగా సత్కరించారు. స్థానిక ఆధ్యాత్మిక సేవకుడు పెతకంశెట్టి రామజోగినాయుడు పర్యవేక్షణలో కార్యక్రమాన్ని నిర్వహించారు.

వేద సభా పరీక్షల్లో 'గాయత్రీ' విద్యార్థుల ప్రతిభ

ఎలమంచిలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మహారాష్ట్ర పూణేలో జరిగిన రెండు వేర్వేరు వేద సభా పరీక్షల్లో ఎలమంచిలి గాయత్రీ సేవా ట్రస్ట్ వేద పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారని వేద పాఠశాల ప్రతినిధి పెద్దింటి సూర్యనారాయణమూర్తి తెలిపారు. పూణేలో వేద శాస్త్రోత్తేజక సభ పరీక్ష అక్టోబరు 4 నుంచి 12వ తేదీ వరకూ, పరశ్రీ వాసుదేవానంద సరస్వతీ, బాబా సహస్రబుద్దే జయంతి వేద సభా పరీక్ష అక్టోబరు 14, 15వ తేదీలలో జరిగాయన్నారు. ఈ పరీక్షల్లో వేదపాఠశాల విద్యార్థులు సమర్థ కులకర్ణి, అవధూత దేవతాళకర్ ఇద్దరూ శాస్త్రోత్తేజకసభా పరీక్షల్లో తృతీయ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు.

వైసీపీ బలోపేతానికి కృషిచేయాలి : ధర్మశ్రీ

అచ్యుతాపురం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు కృషిచేయాలని వైసీపీ ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ పిలుపునిచ్చారు. వైసీపీ మండల అధ్యక్షుడు దేశంశెట్టి శంకరరావు అధ్యక్షతన పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయి నుంచి నియోజక వర్గం వరకు పార్టీకి పూర్వ వైభవం తేవాలన్నారు. కార్యక్రమంలో కోన బుజ్జి, కూండ్రపు వెంకునాయుడు, నర్మాల కుమార్, వాసుపల్లి శ్రీనివాసరావు, కూండ్రపు వెంకునాయుడు, శనివాడ జువ్వాల నాయుడ, రావి శోభన్ బాబు, చేపల శ్రీరాములు పాల్గొన్నారు.

మడుతూరులో యూకలిప్టస్ తోట దగ్ధం


అచ్యుతాపురం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మడుతూరులో మోటూరు త్రినాథస్వామికి చెందిన సుమారు ఎకరాన్నర యూకలిప్టస్ తోట గురువారం మధ్యాహ్నం కాలిపోయింది. మధ్యాహ్నం సుమారు 12 గంటల ప్రాంతంలో తోటలో అగ్ని వ్యాపించింది. విషయం తెలిసిన వెంటనే ఎలమంచిలి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపులోకి తెచ్చారు. కాని అప్పటికే ఎకరాన్నర తోట కాలిపోయింది. సుమారు రూ.ఐదు లక్షల మేర నష్టం వాటిల్లినట్టు రైతు త్రినాథస్వామి తెలిపారు.

'జీఎస్టీ తగ్గింపుతో దిగివచ్చిన ధరలు'

కోటవురట్ల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జీఎస్టీ తగ్గింపుతో అన్ని వస్తువుల ధరలు దిగివచ్చాయని ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. గురువారం కోటవురట్లలో షాపుల వద్దకు వెళ్లి జీఎస్టీ2.0పై వినియోగదారులకు అవగాహన కల్పించారు. తగ్గిన ధరలు ప్రకారమే వినియోగదారులకు వస్తువులను విక్రయించాలని వ్యాపారస్తులకు అవగాహన కల్పిస్తూ హెచ్చరించారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆర్థికంగా లబ్ధిపొందుతారన్నారు.

'పేట' కాలనీల్లో వెలగని వీధి లైట్లు

» చీకట్లో హల్‌చల్ చేస్తున్న దొంగలు.. » అందినకాడికి దోచుకుపోతున్న వైనం



గుంటపల్లికాలనీలో తెల్లవారుజామున నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తి

పాయకరావుపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు కాలనీల్లో వీధిలైట్లు వెలగక అంధకారం నెలకొంది. ఇదే అదనుగా దొంగలు హల్‌చల్ చేస్తున్నారు. పట్టణంలోని 20 వార్డుల్లోని పలు కాలనీల్లో వీధిలైట్లు నెలలు తరబడి వెలగక అంధకారంలో ఉంటున్నాయి. దీంతో దొంగలు చీకట్లో ఇళ్ల బయట ఆరబెట్టిన బట్టలు, వస్తువులు దోచుకుపోతున్నారు. ఇంట్లో ఎవరూ లేకుంటే తలుపుల తాళాలు బద్దలుకొట్టి దోచుకుంటున్నారు. రెండు రోజుల క్రితం ధనిశెట్టినగర్‌లో ఇంట్లో ఎవరూ లేని సమయంలో తలుపులు బద్దలు కొట్టి బంగారం, వెండి వస్తువులు దొంగలు దోచుకుపోవడం ఇందుకు నిదర్శనం. ఈ ప్రాంతాల్లో గత కొంతకాలంగా వీధిలైట్లు వెలగని కారణంగానే దొంగతనాలు జరుగుతున్నాయని, వీధిలైట్లు బాగుచేయించాలని పంచాయతీకి పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకున్నవారు లేరని కాలనీవాసులు వాపోయారు.

స్థానిక గుంటపల్లికాలనీలో కూడా వీధిలైట్లు వెలగక అంధకారం నెలకొనడంతో రాత్రి పూట గుర్తు తెలియని వ్యక్తులు సంచరిస్తూ అందిన మేరకు పట్టుకుపోతున్నారు. బుధవారం తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తి బ్యాటరీ లైటుతో ఇంటింటికి తిరిగిన వైనం సీసీ కెమెరాలో నమోదు కావడంతో కాలనీవాసులు భయపడిపోతున్నారు.

ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి వీధిలైట్లు వెంటనే పునరుద్ధరించాలని, దొంగతనాలు జరగకుండా పోలీసు గస్తీ ముమ్మరం చేయాలని కోరుతున్నారు.



ధనిశెట్టినగర్‌లో వెలగని వీధిలైటు

రాంబిల్లి పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



పీహెచ్‌సీలో వైద్యులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో హైమావతి

రాంబిల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాంబిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ ఎం.హైమావతి గురువారం తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపీని పరిశీలించి సిబ్బంది పనితీరు గురించి స్థానిక వైద్యులను అడిగి తెలుసుకున్నారు. మందుల కొరతపై ఆరా తీశారు. పీహెచ్‌సీలో ప్రసూతి ఆపరేషన్లు ఎక్కువ జరపాలని సిబ్బందిని ఆదేశించారు. ఫీల్డ్ సిబ్బందికి గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరికి అభా ఐడీలు క్రియేట్ చేయాలన్నారు. విధి నిర్వహణలో సిబ్బంది మరింత బాధ్యతతో పనిచేయాలని సూచించారు. రోగులకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలన్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ రాజేశ్, ఎంపీహెచ్‌ఈవో రఘు, పీహెచ్‌ఎన్ లయమ్మ, హెచ్‌వీ గనికమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

రీసర్వే పనులను పరిశీలించిన ఆర్డీవో

అచ్యుతాపురం/రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో చీమలాపల్లిలో జరుగుతున్న రీసర్వే తీరును ఆర్డీవో ఆయాషా గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె రైతుల నుంచి సర్వే బృందాల పనితీరును అడిగి తెలుసుకున్నారు. అలాగే భూమిపైకి హాజరైన రైతుల నుంచి డాక్యుమెంటేషన్ ఏవిధంగా జరుగుతున్నదో పరిశీలించారు. అనంతరం రోజువారీ ప్రోగ్రెస్ టార్గెట్ ప్రకారంగా ఇచ్చిన షెడ్యూల్ ప్రకారం పూర్తిచేయాలని ఆదేశించారు. సరిహద్దులు, కుటుంబాలకు భూమి సర్దుబాటు వివరాలను కూడా దగ్గరుండి సర్వే చేయించుకోవాలని రైతులకు ఆమె సూచించారు. రైతులంతా దగ్గరుండి సర్వే చేయించుకోవాలని సూచించారు. డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వే ఎం. వెంకన్న, తహశీల్దార్ సత్యనారాయణ, మండల సర్వేయర్ మోహన్, వీఆర్‌ఓ శేషు, సనత్ తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో ఆయాషా

కాలపరిమితి రద్దుపై వీవోఏల సంబరాలు



అడ్డరోడ్డు జంక్షన్‌లో వెంకటేష్‌తో కలిసి కేక్ కట్ చేస్తున్న వీవోఏలు

ఎస్.రాయవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వెలుగు వీవోఏలకు గత వైసీపీ ప్రభుత్వం విధించిన మూడేళ్ల కాలపరిమితిని కూటమి ప్రభుత్వం రద్దు చేయడంపై గురువారం అడ్డరోడ్డు జంక్షన్‌లో వీవోఏలు సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ యేజర్ల వినోద్‌రాజు, వైస్‌ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్దం, మాజీ అధ్యక్షుడు ఎన్ వెంకటరాజు, పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు, టీడీపీ నాయకులు సోమిరెడ్డి రాజు, కోన అప్పలరాజు, సమ్మెంగి బీమా తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ఇవ్వాలి

» టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కొప్పిశెట్టి వెంకటేశ్

నక్కపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు విద్యతో పాటు మంచి ఆరోగ్యకరమైన జీవితాన్ని తల్లిదండ్రులు ఇవ్వాలని టీడీపీ నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేశ్ అన్నారు. గురువారం స్థానిక ఐసీడీసీ ప్రాజెక్ట్ కార్యాలయంలో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పౌష్టికాహారం ఆవశ్యకతపై బాలింతలు, గర్భిణులు, పిల్లలకు అంగన్‌వాడీ కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. ఈ సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు చేశారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన పోషకాహార స్టాల్స్ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు గింజాల లక్ష్మణరావు, పీఏసీఎస్ చైర్‌పర్సన్ కొప్పిశెట్టి బుజ్జి, జడ్పీటీసీ మాజీ సభ్యుడు కురందాసు నూకరాజు, మాజీ వైస్ ఎంపీపీ వైబోయిన రమణ, బోదిగల్లం సర్పంచ్ మున్నీషా బేగం, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు కె.లలిత, సత్యవతి, నిషా, దుర్గా, హైమ, సత్య, సుజాత, రంజాన్‌బీబీ, తదితరులు పాల్గొన్నారు.



పౌష్టికాహార స్టాల్స్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

కోటవురట్లలో హోంమంత్రి అనిత పర్యటన రేపు



హోంమంత్రి అనిత పర్యటన ఏర్పాట్లు పరిశీలిస్తున్న టీడీపీ నాయకులు

కోటవురట్ల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఈనెల 18న హోం మంత్రి వంగలపూడి అనిత పర్యటిస్తున్నట్టు టీడీపీ మండల అధ్యక్షుడు పెట్లలింగంనాయుడు తెలిపారు. ఈ సందర్భంగా రూ.73 లక్షలతో చేపట్టే లింగాపురం రోడ్డు-కె.వెంకటాపురం రహదారి మరమ్మతులు, అలాగే రూ.1.45కోట్లతో యండపల్లి నుంచి అన్నవరం మీదుగా వేములపూడి రహదారికి పనులకు ఆమె శంకుస్థాపన చేస్తారన్నారు. శిలాఫలకాల ఏర్పాటుకు స్థలాలను టీడీపీ నాయకులు జానకి శ్రీనివాసరావు, సుంకర్ బాబ్జిలతో పరిశీలించారు.

ధ్యానంపై అవగాహన ర్యాలీ

ఎలమంచిలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పట్టణం లో డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు గురువారం ధ్యానంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఎలమంచిలి శాఖ సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రేమ చంద్రశేఖర్, ఎన్ఎస్ఎస్ ప్రతినిధులు చిట్టిబాబు, అర్జున అప్పారావు, విద్యార్థులు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న డిగ్రీ విద్యార్థులు

మెరుగైన భవిష్యత్తుకు నాణ్యమైన ఆహారం

» సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా

పాయకరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మానవ ఆరోగ్యానికి, మెరుగైన భవిష్యత్తుకు మంచి పౌష్టికాహారం కావాలని బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శైలజ కుర్రా అన్నారు. మండలంలోని సత్యవరంలో గురువారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా తాండవ వాలీ రైతు ఉత్పత్తిదారుల సంఘం, బీసీటీ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మునగాకు, అవిశాకు, ధాన్యాలు, పప్పు గింజలు, నూనె గింజలు, ఆకుకూరలు, కూరగాయలు, పండ్లు, అటవీ ఫలాలు సమతుల్యంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ శివ, డాక్టర్ విజయరాజ్ఞి, నాగేంద్ర, సర్పంచ్ సకిలేటి రాము, మండల వ్యవసాయాధికారి పి.ఆదినారాయణ, ఉపాధ్యాయుడు సత్యనారాయణ, సంఘం ప్రతినిధులు కృష్ణ, సూర్యనారాయణ, నూకరాజు, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థుల ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ పరీక్షలు దోహదం

» ఏవీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎంఎస్. స్వరూప్

ఎలమంచిలి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు టాలెంట్ పరీక్షలు ఎంతగానో దోహదపడతాయని ఏవీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఎంఎస్. స్వరూప్ అన్నారు. గురువారం పట్టణంలోని వాగ్దేవి కళాశాల ఆవరణలో టాలెంట్ పరీక్షల్లో విజేతలకు ప్రైజ్ మనీని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చారిటబుల్ ట్రస్టు ద్వారా విద్యాభివృద్ధికే కాకుండా సామాజిక అంశాలు, ప్రధానంగా పేదలకు వైద్య సేవలు అందించడం సాగిస్తున్నామన్నారు. ఈనెల 22వ తేదీన ఎలమంచిలిలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామన్నారు. టాలెంట్ పరీక్షల్లో వాగ్దేవి కళాశాల విద్యార్థి బి.శ్యామ్ నూకేష్‌కు ప్రథమ బహుమతి రూ.25 వేలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని పి. తేజస్వినికి ద్వితీయ బహుమతి రూ.15వేలు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ముప్పిన శిరీషకు తృతీయ బహుమతి రూ.10 వేలు అందజేశారు. అలాగే జూనియర్ విభాగంలో అచ్యుతాపురం భవానీ విద్యానికేతన్ విద్యార్థి సాయి గణేష్‌కు ప్రథమ స్థానం, ఎలమంచిలి శ్రీచైతన్య స్కూలుకు చెందిన జ్యోతికళకు ద్వితీయ బహుమతి కింద ప్రైజ్‌మనీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు తుట్టా నాగ శ్రీను, కళాశాల ప్రతినిధి అడపా శేషగిరిరావు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



ప్రైజ్ మనీ పంపిణీ చేస్తున్న ట్రస్ట్ చైర్మన్ ఎస్ఏ స్వరూప్

వైద్య కళాశాలల పీపీపీకి వ్యతిరేకంగా వైసీపీ సంతకాల సేకరణ

పాయకరావుపేట రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మెడికల్ కాలేజీ పీపీపీ విధానానికి వ్యతిరేకంగా సంతకాల సేకరణ కార్యక్రమాన్ని గురువారం మండలంలోని సీతారాంపురంలో వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి కంబాల జోగులు, రాష్ట్ర కార్యదర్శి చిక్కాల రామారావు ప్రారంభించారు. కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు గెడ్డమూరి శ్రీనివాసరావు, నాయకులు ధనిశెట్టి బాబూరావు, ధనిశెట్టి మహేశ్, దగ్గుపల్లి సాయిబాబా, జగతా శ్రీనివాసరావు, రాజేశ్ ఖన్నా, యజ్జల సత్యనారాయణ, రామాల శ్రీనువాసరావు, పక్కుర్తి లోవకుమార్, గోవిందు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో..

మండలంలో వెంకటాపురం గ్రామంలో గురువారం వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయవద్దంటూ వైసీపీ నేతలు సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చింనాయుడు, సర్పంచ్ సుందరపు నీలకంఠస్వామి, ఉపసర్పంచ్ బొమ్మిరెడ్డిపల్లి సాయివజ్రం, బొడ్డేడ లిల్లీ, రేపాక బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

రాంబిల్లిలో..

వైద్య కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ గురువారం మండలంలోని మామిడివాడ గ్రామంలో వైసీపీ నాయకులు సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు ధూళి నాగరాజు, వైసీపీ మండల అధ్యక్షుడు పి.కిషోర్, మాజీ అధ్యక్షుడు జి.శ్రీనుబాబు, నాయకులు నెట్టెం సత్యనారాయణ, ఎస్‌వీ. సూర్యనారాయణ, ఎం.రాఘవేంద్ర, బుస్సా చిరంజీవి, బొడ్డు చిన్నారి, పి.కనకరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'పథకాలను వినియోగించుకోవాలి'

రాంబిల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను వినియోగించుకోవాలని జాగరణ మంచ్ సహ సంయోజకులు మహనీయ ప్రదీపన్ జీ అన్నారు. గురువారం ఇక్కడ నిర్వహించిన మత్స్యకార సంక్షేమ సమితి (ఎంఎస్ఎస్) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మత్స్యకార సంక్షేమ సమితి కమిటీలను మరింతగా బలోపేతం చేయాలన్నారు. యువత త్రివిధ దళాలకు సంబంధించిన ట్రైనింగ్ పూర్తి చేసి దేశ సరిహద్దుల్లో పనిచేసే విధంగా తయారుకావాలన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కోర్సులను కూడా ఏర్పాటు చేస్తామన్నారు. అనంతరం రాష్ట్ర, జాతీయ స్థాయి స్విమ్మింగ్ పోటీల్లో ఐదు పతకాలు సాధించిన వాడనర్సాపురం గ్రామానికి చెందిన మైలపల్లి శ్రీనివాస్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురునాథ్, రంగనాయకులు, సూరాడ నూకరాజు, సర్పంచ్ కారే రామారావు, మాజీసర్పంచులు చింతకాయల ఎర్రయ్య, ఎరిపల్లి చిట్టిబాబు, మత్స్యకార నేతలు కోడ శ్రీను, ఎరిపల్లి అజయ్, సూరాడ రమణ, చోడపల్లి మంగరాజు, చింతకాయల గగన్, చోడపల్లి కోదండరావు పాల్గొన్నారు.

దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారం ఇవ్వాలి

పాయకరావుపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనుల్లో భాగంగా చేపడుతున్న బాంబు బ్లాస్టింగ్‌లో దెబ్బతింటున్న ఇళ్లకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం అందించాలని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి దగ్గుపల్లి సాయిబాబా డిమాండ్ చేశారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పోలవరం ఎడమ కాలువ పనులు ప్రజలకు నష్టం కలగకుండా చేయాలన్నారు. కాంట్రాక్టర్ తన ఇష్టం వచ్చినట్టు బ్లాస్టింగ్ చేయడం వలన దుర్గానగర్, దుర్గాకాలనీల్లో ఇళ్లు దెబ్బతింటున్నాయన్నారు. ఇప్పటి వరకు దెబ్బతిన్న ఇళ్లపై సర్వే చేసి బాధితులకు నష్టపరిహారాన్ని అందజేయాలని సాయిబాబా కోరారు.

వాడపాలెం తీరంలో ఆగని ఇసుక దోపిడీ

రాంబిల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని రాంబిల్లి శివారు వాడపాలెం సముద్రతీరం వెంబడి ఇసుక దోపిడీ దర్జాగా సాగుతోంది. ఇసుక తవ్వకాలను అరికట్టాల్సిన అధికార యంత్రాంగం చోద్యం చూస్తోంది. అక్రమార్కులు ఇష్టారాజ్యంగా సముద్రతీరం వద్ద దారులు ఏర్పాటు చేసుకొని రాత్రి సమయాల్లో ఇసుకను తవ్వి తరలిస్తూ లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. రాంబిల్లి పరిసర ప్రాంతాల్లో పలు కట్టడాలకు, పునాదులు నింపుకొనేందుకు ఇసుకకు మంచి డిమాండ్ ఉండడంతో అక్రమార్కులు కన్ను సముద్రతీరం వెంబడి ఉన్న ఇసుకపై పడింది. దూరాన్ని బట్టి ట్రాక్టర్ ఇసుకను రూ.3వేలు నుంచి రూ.5వేలు వరకు విక్రయిస్తున్నట్టు తెలిసింది. ఇసుక దోపిడీ జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



వాడపాలెం తీరంలో ఇసుక తవ్వకాలు జరపుతున్న ప్రదేశాలు

గెడ్డపాలెం రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

ఎస్.రాయవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గెడ్డపాలెం హైవే జంక్షన్ నుంచి గ్రామానికి వెళ్లే కిలోమీటరన్నర రహదారి నిర్మాణానికి గురువారం వైస్ ఎంపీపీ బొలిశెట్టి గోవిందరావు, మాజీ ఎంపీపీ యేజెర్ల వినోద్‌రాజు, టీడీపీ మండల అధ్యక్షుడు అమలకంటి అబద్దం శంకుస్థాపన చేశారు. ఈ రోడ్డును రూ 60 లక్షలతో నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్‌పర్సన్‌లు గుర్రం రామకృష్ణ, తుమ్మపాల నాగేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు బాలం సూరిబాబు, టీడీపీ నేతలు తన్నీరు ఎరకయ్య, సోమిరెడ్డి రాజు, పల్లెల జగ్గారావు, కోన అప్పలరాజు పాల్గొన్నారు.

ధర్మవరం అగ్రహారంలో సరస్వతీదేవి విగ్రహ ప్రతిష్ఠ



సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన నాయకులు, పూర్వ విద్యార్థులు

ఎస్.రాయవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ధర్మవరం అగ్రహారం జడ్పీ హైస్కూల్‌లో గురువారం సరస్వతీదేవి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఈ విగ్రహాన్ని 2010-11 పదో తరగతి పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో హైస్కూల్ హెచ్‌ఎం ప్రశాంతి, ఉపసర్పంచ్ కలిగట్ల మాణిక్యం, మాజీ ఉప సర్పంచ్ సియ్యాదుల అచ్యుత్‌కుమార్, గ్రామ పెద్దలు వెదుళ్ళ బంగారి, శ్రీపాదుల శ్రీను, కర్రి శ్రీను, పి. విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జీఎస్టీ సంస్కరణలపై 'బుద్ద' విస్తృత ప్రచారం



వెంకుపాలెంలో జీఎస్టీపై అవగాహన కల్పిస్తున్న బుద్ద నాగజగదీష్

కొత్తూరు, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి) : కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జీఎస్టీ సంస్కరణల వల్ల సామాన్య, మధ్య తరగతి ప్రజలకు ఎంతో ఊరట లభించిందని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. వెంకుపాలెంలో గురువారం జీఎస్టీపై ఆయన ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. జీఎస్టీ తగ్గడం వల్ల నిత్యావసరాలు, మందులు, ఆరోగ్య బీమా, రెడీమేడ్ దుస్తులు, వినోదం, ఆటో మొబైల్, రవాణా తదితర అన్ని రంగాల్లో ధరలు తగ్గాయన్నారు. తద్వారా ప్రజల్లో కొనుగోలు శక్తి పెరుగుతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొడ్డి సూరిబాబు, పొలమరశెట్టి సూరిబాబు, ఆడారి నారాయణరావు, రాపేటి రాము, శరగడం నాగేశ్వరరావు, బుద్ద శివనాయుడు, రేఖా రమణమూర్తి, పోలిన సత్యారావు, పొలమరశెట్టి అప్పలస్వామినాయుడు తదితరులు పాల్గొన్నారు.

రెండు గ్రామాల్లో ఘనంగా మరిడిమాంబ పండుగ



అమ్మవారిని దర్శించుకుంటున్న మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద, సరేంద్ర

కొత్తూరు, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి) : అనకాపల్లి మండలం కొత్తూరు, పిసినికాడ గ్రామాల్లో మరిడిమాంబ పండుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ, గవర కార్పొరేషన్ ఛైర్మన్ మళ్ళ సురేంద్ర అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ ప్రతినిధులు, టీడీపీ నాయకులు మేడిశెట్టి సత్తిబాబు, మేడిశెట్టి నూకరాజు, కోన శ్రీను తదితరులు వారిని శాలువాలతో సత్కరించి అమ్మవారి చిత్రపటాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు మళ్ళ రాము, మళ్ళ శ్రీను, పోలారపు త్రినాథ్, బొద్దపు ప్రసాద్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

20 నుంచి దిబ్బ వీధిలో నాగుల చవితి ఉత్సవాలు



ఉత్సవ బ్రోచర్‌ను ఆవిష్కరిస్తున్న మాజీ మంత్రి దాడి వీరభద్రరావు, తదితరులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని గవరపాలెం దిబ్బ వీధిలో గల వల్లీ దేవసేన సమేత కల్యాణ సుబ్రహ్మణ్యస్వామి, నాగేంద్రస్వామి దేవస్థానంలో ఈనెల 20 నుంచి 25వ తేదీ వరకు నాగుల చవితి ఉత్సవాలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించి విస్తృతంగా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఉత్సవ బ్రోచర్‌ను గురువారం మాజీ మంత్రి దాడి వీరభద్రరావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

'బాలికలకు మెడిటేషన్, యోగా దినచర్య కావాలి'

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : బాలికలు చిరుతిండ్లు, ఫాస్ట్‌ఫుడ్ వంటి వాటికి దూరంగా ఉండాలని ఆయుర్వేద వైద్యురాలు కె.లావణ్య సూచించారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో 'కౌమార బాలికలకు సంపూర్ణ ఆరోగ్యం- పరిశుభ్రత' అంశంపై గురువారం ఇక్కడి దాడి వీరునాయుడు కళాశాలలో ఏర్పాటైన అవగాహన సదస్సులో మాట్లాడారు. బాలికలు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఆహారపు అలవాట్లు, పరిశుభ్రత తదితరాలపై అవగాహన కల్పించారు. చిరుతిండ్లు తినడం వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. వాటిని నివారించి ఇంట్లో తయారు చేసిన ఆహార పదార్థాలను తీసుకోవాలన్నారు. విద్యార్థి దశ నుంచి ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, మెడిటేషన్, యోగా వంటి వాటిని దినచర్యగా మార్చుకోవాలని సూచించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్.దయామాధురి, అధ్యాపకులు మేరీజ్యోతి, డి.శ్వేత, ఎస్.అనంతలక్ష్మి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బల్క్‌డ్రగ్ పార్కు రద్దు చేయాలంటూ నిరసన



నెహ్రూచౌక్‌లో నిరసన తెలియజేస్తున్న వామపక్ష నాయకులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్షాలు, ప్రజా సంఘాల నాయకులు గురువారం స్థానిక నెహ్రూచౌక్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు, సీపీఐ జిల్లా కార్యదర్శి రామునాయుడు మాట్లాడుతూ మత్స్యకారుల జీవనోపాధికి భంగం కలిగే బల్క్‌డ్రగ్ పార్కు ఏర్పాటును ప్రభుత్వం విరమించుకోవాలని డిమాండ్ చేశారు. మత్స్యకారులు శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే ఆ పోరాటాన్ని అణచి వేసేందుకు కుట్ర పూరితంగా రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగిస్తుండడం తగదన్నారు. రాజయ్యపేటలో పోలీస్ పికెట్ ఏర్పాటు చేసి ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. వామపక్ష నాయకులు గంటా శ్రీరామ్, ఆర్.శంకరరావు, వి.వి.శ్రీనివాసరావు, రాజాన దొరబాబు, వైఎస్ భద్రం, తాకాశి వెంకటేశ్వరరావు, రైతు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

వినాయక మందిరం నిర్మాణానికి విరాళం



మందిర నిర్మాణానికి విరాళాన్ని అందిస్తున్న భక్తులు

తుమ్మపాల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మేజర్ పంచాయతీ తుమ్మపాలలో వినాయక మందిర నిర్మాణానికి ఇదే గ్రామానికి చెందిన చదరం కాశీ కుటుంబ సభ్యులు లక్ష్మీకాంతం, మహాలక్ష్మినాయుడు, లక్ష్మీగణేశ్‌లు లక్షా ఒక వెయ్యి నూట పదహారు రూపాయలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్మాణ కమిటీ ప్రతినిధులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం శరవేగంగా సాగుతున్నట్టు చెప్పారు. అనంతరం దాతలను ఘనంగా సత్కరించారు.

పంచారామాలకు ప్రత్యేక సర్వీసులు

▸▸ కార్తీక మాసం ఆరంభం కానున్నందున ఆ దిశగా దృష్టి సారించండి ▸▸ ఆర్టీసీ అధికారులకు డీపీటీవో ప్రవీణ ఆదేశం



డిపో అధికారులతో మాట్లాడుతున్న డీపీటీవో ప్రవీణ

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ప్రారంభంకానున్న సందర్భంగా జిల్లాలోని రెండు డిపోల నుంచి పంచారామాలకు ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆర్టీసీ డీపీటీవో వి.ప్రవీణ ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో అనకాపల్లి, నర్సీపట్నం డీఎంలు, సీఐలతో ఆమె సమావేశమయ్యారు. ఈ నెల 26న, నవంబరు రెండు, తొమ్మిది, 16 తేదీల్లో పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటకు సర్వీసులు సిద్ధం చేయాలన్నారు. ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఆమె సూచించారు. అనంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఈ క్షేత్రాలకు అల్ట్రా డీలక్స్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. గ్రూపుల వారీగా ఈ పంచారామాలకు ఎవరైనా వెళ్లేందుకు ముందుకు వస్తే బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కార్తీకమాసం పిక్నిక్‌లకు కూడా స్పెషల్ బస్సులు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. శబరిమలైకు కూడా బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనకాపల్లి కాంప్లెక్స్‌లోకి దూర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఈవిషయాన్ని ఈడీ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కాంప్లెక్స్ ఆవరణలో వర్షపునీరు నిలిచిపోకుండా ఉండేందుకు ఔట్‌లెట్ సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ఎమ్మెల్యే దృష్టి సారించారని ఆమె వివరించారు. సమావేశంలో అనకాపల్లి, నర్సీపట్నం డిపోల మేనేజర్లు కె.హనుమశ్రీ, ధీరజ్, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మురుగు సమస్య పరిష్కారానికి మ్యాజిక్ డ్రైన్లు

▸▸ ప్రజలు ఆసక్తి చూపితే అమలు : జడ్పీ సీఈవో నారాయణరావు



అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నారాయణరావు

సబ్బవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో మురుగు సమస్యను పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం నూతనంగా మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణ వ్యవస్థను అమలులోకి తీసుకు వచ్చినట్టు జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి నారాయణరావు తెలిపారు. మండలంలోని బంగారమ్మపాలెం, అంతకాపల్లి, నారపాడు గ్రామాల్లో గురువారం పర్యటించి పారిశుధ్య నిర్వహణ, సంపద కేంద్రాన్ని పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో సమావేశమయ్యారు. మురుగు సమస్య పరిష్కారానికి తక్కువ నిధులతో మ్యాజిక్ డ్రైన్లు నిర్మించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ప్రయోగాత్మకంగా వీటిని నిర్మాణం చేపట్టినట్టు చెప్పారు. ఇక్కడ కూడా ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఆసక్తి చూపించి ముందుకు వస్తే ఆయా గ్రామాల్లో మురుగు సమస్యను పరిష్కరించేందుకు మ్యాజిక్ డ్రైన్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందని వివరించారు. ముందుగా ప్రజా ప్రతినిధులు వీటిపై అవగాహన పెంచుకుని ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పారిశుధ్య నిర్వహణలో అంతకాపల్లి ముందున్నట్టు చెప్పారు. నారపాడు వెనకంజలో ఉందన్నారు. గ్రామాలు పరిశుభ్రంగా ఉంచేందుకు పారిశుధ్యం, సంపద కేంద్రాల నిర్వహణపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి, ఎంపీడీవో పి.పద్మజ, సర్పంచులు ఎస్.నారాయణమూర్తి, బోను నాయుడు, పడాల వెంకటరమణ, దాడి లావణ్య, ఎంపీటీసీ సభ్యులు కర్రి అప్పారావు, గవర రాజబాబు, బోకం రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ సమస్య లేకుండా బస్సులు నడపాలి

▸▸ డ్రైవర్లు, కండక్టర్ల సమావేశంలో సీఐ వెంకటనారాయణ, ఆర్టీసీ డీఎం హనుమశ్రీ



సిబ్బందికి సూచనలిస్తున్న ట్రాఫిక్ సీఐ వెంకటనారాయణ, చిత్రంలో డీఎం

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా బస్సులను క్రమపద్ధతిలో నడపాలని అనకాపల్లి ట్రాఫిక్ సీఐ ఎం.వెంకటనారాయణ, ఆర్టీసీ డిపో మేనేజర్ కె.హనుమశ్రీ సూచించారు. డిపో గేటు వద్ద బస్సు డ్రైవర్లు, కండక్టర్లతో గురువారం సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బస్సులను రహదారిలో ఎక్కడ పడితే అక్కడ ఆపకుండా కేటాయించిన స్థలంలోనే నిలిచి ప్రయాణికులను ఎక్కించుకొని గమ్యస్థానాలకు చేర్చాలన్నారు. అలాగే బస్సు డోర్ వద్ద ప్రయాణికులు వేలాడి వెళ్లే విధానానికి స్వస్తి చెప్పాలని స్పష్టం చేశారు. బస్సుల వల్ల ప్రజలు ఎవరూ ప్రమాదాల బారిన పడకుండా ఏకాగ్రతతో నడిపి ప్రయాణికులను కూడా సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని సూచించారు. అనంతరం ట్రాఫిక్ నిబంధనల గురించి వివరించారు.

ప్రభుత్వ రేటు కంటే మూడు రెట్లు చెల్లిస్తేనే భూములు

▸▸ సమావేశంలో తేల్చి చెప్పిన 'సుజల స్రవంతి' రైతులు



రైతుల అభిప్రాయాన్ని వింటున్న డిప్యూటీ కలెక్టర్ రమామణి, తదితరులు

కశింకోట, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి) : ఉత్తరాంధ్ర సుజల స్రవంతి కాలువ పనులకు ప్రభుత్వ రేటు కంటే మూడు రెట్లు ధర చెల్లిస్తేనే భూములిస్తామని ఉగ్గిపాలెం రైతులు తేల్చి చెప్పారు. గురువారం సదరు గ్రామంలో రెవెన్యూ అధికారులు రైతులతో సమావేశమయ్యారు. భూముల్లో సరిహద్దులను నిర్ణయించి, అర్హులైన రైతులను గుర్తించాలన్నారు. అనంతరం పూర్తి సర్వే చేపట్టి ఎవరెవరికి ఎంత వరకు భూమి సుజల స్రవంతికి అవసరం కానుందో తెలియజేయాలని రైతులు కోరారు. ఇప్పటికి మూడుసార్లు సమావేశం ఏర్పాటు చేసినా రైతుల భూమి ఎంత పోతున్న విషయాన్ని స్పష్టంగా చెప్పకపోవడం తగదన్నారు. తక్షణమే సర్వే నిర్వహించి రైతుల భూముల వివరాలను బహిర్గతం చేయాలన్నారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ రేటు కంటే మూడు రెట్లు అదనంగా చెల్లిస్తేనే తమ భూములను సుజల స్రవంతి పనులకు ఇస్తామని స్పష్టం చేశారు. దీనిపై డిప్యూటీ కలెక్టర్ రమామణి, తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్ళి ఆమె ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కలగ గున్నయ్యనాయుడు, కూటమి నాయకులు కలగ గోవింద, ఎంపీటీసీ పార్వతి, నాగభూషణం, సోమేశ్వరరావు, రైతులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఉత్సాహంగా క్రీడా పోటీలు



జెండా ఊపి పోటీలను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్

లంకెలపాలెం/సబ్బవరం/ కశింకోట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఇక్కడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మండల స్థాయి అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించారు. మండలం వ్యాప్తంగా గల పాఠశాలల విద్యార్థులు ఉత్సాహంగా హాజరయ్యారు. తొలుత ఈ పోటీలను 79వ వార్డు కార్పొరేటర్ రౌతు శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రౌతు నాగేశ్వరరావు, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కో- ఆర్డినేటర్ లక్ష్మి, వ్యాయామ ఉపాధ్యాయులు మోటూరి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో శుక్ర, శనివారాల్లో సబ్బవరంలో క్రీడాకారుల ఎంపిక నిర్వహించనున్నామని ఎస్‌జీఎఫ్ కో-ఆర్డినేటర్ అబ్దుల్ రెహ్మాన్ తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులు హాజరు కావచ్చునన్నారు. తవ్వవానిపాలెం మినర్వా స్కూల్ గ్రౌండ్‌లో పోటీలు నిర్వహిస్తామని చెప్పారు. అలాగే, కశింకోటలోని డీపీఎస్ స్కూల్‌లో శుక్ర, శనివారాల్లో బాలురు, బాలికలకు కబడ్డీ, ఖోఖో, షటిల్, వాలీబాల్, చెస్, యోగా, అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికలు జరుపుతామని హెచ్‌ఎం ఎన్.ప్రసాద్ తెలిపారు.

పశువులకు సోకే వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్‌లను అందజేస్తున్న ఏడీ రామకృష్ణ కీర్తి

పరవాడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పశువులకు సోకే వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని పశు సంవర్థక శాఖ పరవాడ డివిజన్ ఏడీ రామకృష్ణ కీర్తి సూచించారు. పశు సంవర్థక శాఖ, పశుగణాభివృద్ధి సంస్థ, గోకుల మిషన్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం కలపాక పంచాయతీ మూలస్వయం భూవరంలో ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరంలో మాట్లాడారు. పశువులకు వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. ఈ శిబిరంలో 36 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 27 పెయ్యిలకు నట్టల నివారణ మందులు, మరో 25 పశువులకు ఇతర వ్యాధులకు సంబంధించిన వైద్య సేవలు అందించారు. అనంతరం పాల దిగుబడి పెంచుకునేందుకు రైతులకు మినరల్ మిక్చర్ ప్యాకెట్లను ఏడీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యాధికారులు సౌజన్య, అనూష, సురేష్‌కుమార్, స్థానిక నాయకులు ఇందల అశోక్ కుమార్, బొండా పవన్‌కళ్యాణ్, పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యం కావాలి

▸▸ రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాల ముగింపులో ఎంపీపీ సూర్యకుమారి



సీమంతాలు జరిగిన గర్భిణులతో ఎంపీపీ సూర్యకుమారి, సీడీపీవో లలితకుమారి

సబ్బవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఆరోగ్యవంతమైన సమాజమే లక్ష్యంగా అంగన్‌వాడీ సిబ్బంది పనిచేయాలని ఎంపీపీ బోకం సూర్యకుమారి సూచించారు. గురువారం ఇక్కడ సీడీపీవో లలితకుమారి అధ్యక్షతన జరిగిన ఎనిమిదో రాష్ట్రీయ పోషణ్ మాసోత్సవాల ముగింపులో ముఖ్య అతిథిగా మాట్లాడారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న పౌష్టికాహారాన్ని సకాలంలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందజేయాలన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తొలుత అంగన్‌వాడీ కేంద్రాలకు పంపి చదువుపై శ్రద్ధ పెరిగేలా చూడాలన్నారు. అంతకు ముందు జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అభివృద్ధి అధికారిణి ఎన్.సూర్యలక్ష్మి మాట్లాడుతూ మాతా శిశు మరణాలను తగ్గించేందుకు ప్రభుత్వాలు పలు పథకాలు అమలు చేస్తున్నట్టు చెప్పారు. పౌష్టిహారం లోపం తలెత్తితే ఏర్పడే అనారోగ్య లక్షణాలను ఆమె వివరించారు. అనంతరం గర్భిణులకు సామూహిక సీమంతాలు, చిన్న పిల్లలకు అన్నప్రాసన జరిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి.పద్మజ, సీడీపీవో లలితకుమారి, వైస్ ఎంపీపీ మామిడి లక్ష్మి, సర్పంచులు ఎస్.నారాయణమూర్తి, పడాల వెంకటరమణ, బోను నాయుడు, ఎంపీటీసీ సభ్యులు కర్రి అప్పారావు, గవర రాజు, బోకం రామునాయుడు, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ ఉద్యోగుల కోసం గ్రీవెన్స్

అనకాపల్లి కలెక్టరేట్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి కలెక్టరేట్‌లో పనిచేసే ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి శుక్రవారం గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం పదిన్నర గంటలకు కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రారంభం కానుందని వివరించారు. అన్ని శాఖల అధికారులు హాజరు కానున్నందున ఉద్యోగులు తమ సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాల్సిందిగా ఆమె సూచించారు. గతంలో జరిగిన గ్రీవెన్స్‌లో ఇచ్చిన వినతులపై పురోగతిని కూడా తెలుసుకోవచ్చునని పేర్కొన్నారు.

ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలిగా వరలక్ష్మి నియామకం

కశింకోట, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి) : ఐద్వా జిల్లా కార్యదర్శిగా పని చేసిన డి.డి.వరలక్ష్మికి రాష్ట్ర కమిటీలో చోటు లభించింది. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. అనంతపురంలో జరిగిన ఐద్వా మహాసభల్లో వరలక్ష్మిని ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారని తెలిపారు. ఈమె ఎంపిక పట్ల కశింకోట మండలంలోని పలు మహిళా సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సబ్బవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఇక్కడి సబ్ స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఎస్.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు రత్నాకర్ కృతజ్ఞతలు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : విశాఖను దేశంలోనే ఏఐ హబ్‌గా తయారు చేయడానికి ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ అన్నారు. గురువారం ఆయన ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ చంద్రబాబు పన్నెండు నెలల కృషి ఫలితంగా విశాఖపట్నంలో రూ.లక్షా 33వేల కోట్లతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం కుదరడం ఆనందంగా ఉందన్నారు. ఇలా ఎన్నెన్నో కంపెనీలు విశాఖకు వస్తుండడంపై హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు కృషి చేస్తున్న వారికి కృతజ్ఞతలు తెలిపారు.

'మల్లోడి గెడ్డలో ఫార్మా వ్యర్థ జలాలను తోడించాలి'

పరవాడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం పరవాడ నుంచి భరణికం వెళ్లే ప్రధాన రహదారికి ఆనుకొని ఉన్న మల్లోడి గెడ్డలో పేరుకుపోయిన ఫార్మా వ్యర్థ జలాలను మోటారు సాయంతో తోడించాలని భరణికం మాజీ సర్పంచ్ బొండా తాతారావు కోరారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాంకీ యాజమాన్యం ఫార్మా వ్యర్థ జలాలను శుద్ధి చేయకుండా నేరుగా మల్లోడిగెడ్డ వాగులోకి విడిచి పెట్టడంతో పూర్తిగా కలుషితమైపోయిందని వాపోయారు. దీనివల్ల భూగర్భ జలాలకు ప్రమాదం పొంచి ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యర్థ జలాలను సీఈటీపీ ద్వారా శుద్ధి చేసి సముద్రంలోకి విడిచి పెట్టాల్సి ఉన్నప్పటికీ, అలా చేయకుండా నేరుగా బహిరంగ ప్రదేశాల్లోకి విడిచి పెడుతుండడం తగదన్నారు. రాంకీ తీరు కారణంగా పరవాడ, భరణికం, తానాం, తాడి, ఈ.బోనంగి, లంకెలపాలెం, సాలాపువానిపాలెం గ్రామాల ప్రజలు కాలుష్యంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. వెంటనే సదరు సంస్థ యాజమాన్యంపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

చేతుల పరిశుభ్రతతో వ్యాధులు దూరం

తుమ్మపాల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ తమ చేతులను అన్ని సందర్భాల్లో పరిశుభ్రంగా ఉంచుకోవాలని తుమ్మపాల పీహెచ్‌సీ డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి.మంగమ్మ సూచించారు. ఇక్కడి గుండాల వద్ద గల బాలికల వసతి గృహంలో గురువారం విద్యార్థినులకు నిర్వహించిన అవగాహన సదస్సులో మాట్లాడారు. చేతులను పరిశుభ్రంగా ఉంచుకోకుంటే రోగాలు ప్రబలే ప్రమాదం ఉందన్నారు. ఎప్పటికప్పుడు చేతులను శుభ్రంగా కడుకోవాలన్నారు. చేతుల్లోంచి క్రిములు శరీరంలోకి చొరబడే అవకాశముందన్న విషయాన్ని అందరూ గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంల

ఉపాధ్యాయుల నియామకం చేపట్టాలి : యూటీఎఫ్

తుమ్మపాల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన డీఎస్సీలో సుమారు 16 వేల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయడం ఆనందదాయకమని యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొంది చినబ్బాయి అన్నారు. తక్షణమే పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామాకాన్ని చేపట్టాలని కోరారు. గురువారం ఇక్కడ విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామ కాన్ని ఇంతవరకు చేపట్టకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదన్నారు. పలు పాఠశాలల్లో పర్మినెంట్ ఉపాధ్యాయులు లేక ప్రస్తుతం ఉన్న ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఈ కారణంగా పలువురు ఉపాధ్యాయులు పని ఒత్తిడితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు చెప్పారు. తక్షణమే ఈ అంశాన్ని ప్రభుత్వం పరిగణలోకి తీసుకొని సమస్యను పరిష్కరించాలని ఆయన కోరారు.

కల్తీ మద్యం పేరిట జగన్ దుష్ప్రచారం

» జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్


మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

పాడేరురూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): కల్తీ మద్యమంటూ విషప్రచారంతో జగన్‌రెడ్డి రాష్ట్ర ప్ర జలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ ఆరోపించారు. గురువారం ఆయన క్యాంప్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జగన్ స్వప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వంపై త రచూ బురద చల్లడం పరిపాటిగా మారిందన్నారు. జగన్‌రెడ్డి చెప్పే మాటలను నమ్మేప రిస్థితిలో ప్రజలు లే రన్న విషయం ఆయనకు అర్థం కాకపోవడం దురదృష్టకరమన్నారు. జగన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో రైతులు, రైతుకూలీలు, నిరుద్యోగుల ఆత్మహత్యలపై ఒక్కసారైనా స్పందించారా? అని ఆయన ప్రశ్నించా రు. 2022లో జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మరణాలపై ఎ టువంటి చర్యలు చేపట్టక పోగా, అసెంబ్లీలో అవి సహజ మరణాలుగా చి త్రీకరించి ప్రజలను మోసగించినట్టు ఆరోపించారు. జగన్ ప్రతీ అంశాన్ని రాజకీయం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాడన్నారు. కానీ, కూటమి ప్రభుత్వం సంక్షేమానికే ప్రాధాన్యం ఇస్తోందన్నారు. అన్నమయ్య జిల్లాలో కల్తీ మద్యం ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుందన్నారు.14 మందిని గుర్తించి ఇప్పటికే 10 మందిని అరెస్టు చేసిందన్నారు. ఐదేళ్ల పాలనలో ప్రజల ప్రాణాలను బలితీసుకున్న జగన్ చరిత్రను ప్రజలు ఎప్పటికీ మరిచి పోరన్న విషయాన్ని ఆయన గుర్తించాలని హితవు పలికారు.

రహదారి సౌకర్యం కల్పించండి

» జెర్రెల కొత్తూరు గ్రామస్థులు వేడుకోలు


అధికారులను వేడుకుంటున్న గ్రామసులు

గూడెంకొత్తవీధి, అక్టోబరు 16 , (ఆంధ్రజ్యోతి) : గూడెంకొత్తవీధి మండలం జెర్రెల పంచాయతీకి చెందిన జెర్రెల కొత్తూరు గ్రామానికి రహదా నిర్మించాలంటూ గిరిజనులు అధికారులను అభ్యర్థించారు. గురువారం వారు నిరసన వ్యక్తంచేశారు. ఎన్నో ఏళ్లుగా సౌకర్యం లేక తీవ్ర అవస్థలు పడుతున్నామని, సమస్యపై జిల్లా కలెక్టర్ దృష్టికి కూడా తీసుకువెళ్లినా స్పందన రాలేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను, గర్భిణులు ఆసుపత్రికి తరలించాలంటూ తమకు డోలీ మోతలే శరణ్యమని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షాకాలం వాగులు పొంగి ప్రవహిస్తున్న సమయంలో నిత్యావసర సరుకుల కోసం, పిల్లల పాఠశాలలకు పంపించడానికి ఎన్నో ఇబ్బందులు ప డుతున్నామన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి రహదారి సౌకర్యం కల్పించాలని వేడుకున్నారు.

టీడీపీ నాయకుడు మత్స్యలింగానికి నివాళి


మత్స్యలింగం మృతదేహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

పాడేరురూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు వంతాల మత్స్యలింగం నాయుడు మృతి తీరని లోటని పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ వంజంగి కాంతమ్మ అన్నారు. మం డలంలోని లగిశపల్లి గ్రామానికి చెందిన మత్స్యలింగం నాయుడు అనారోగ్యంతో బుధవారం సాయంత్రం ఇంటి వద్ద తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు నాగరాజు తదితరులు గురువారం ఉదయం ఆయన స్వగ్రామానికి తరలివెళ్లి ఆ యన భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చారు. గత మూడు దశాబ్దాలుగా టీడీపీలో ఉంటూ ప్రజా సేవ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో లగిశపల్లి సర్పంచ్ లకే పార్వతమ్మ, తెలుగు రైతు నియోజవర్గ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ బాకూరు బాలరాజు, నాయకులు పూజారి మాలయ్యదొర, లకే చిట్టమ్మ, నాయకులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కు సత్కారం


మత్స్యలింగం మృతదేహానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

పాడేరు, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): ప్రపంచ ఎనస్తీషియా దినోత్సవం పురస్కరించుకుని గురువారం స్థానిక ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ డి.హేమలతదేవిని ఘనంగా సత్కరించారు. ఆమె ఎనస్తీషియా దినోత్సవం ప్రత్యేకతను ఈసందర్భంగా వివరించారు. ఈకార్యక్రమంలో మెడికల్ కాలేజీలోని అన్ని విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

మద్యం నాణ్యత నిర్ధారణకు యాప్: సీఐ


మద్యం సీసా పైనున్న క్యూఆర్ కోడ్‌ను స్కానింగ్ చేయిస్తున్న సీఐ

చింతపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి):దుకాణాల్లో కల్తీ మద్యం విక్రయిస్తున్నారని కొంత మంది వ్యక్తుల అసత్య ప్రచారాన్ని నమ్మొద్దని స్థానిక ఎక్సైజ్ సీఐ కూర్మారావు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మద్యం దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈసం దర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణాల్లో విక్రయిస్తున్న మద్యం కల్తీదా.. కాదా.. అనే సమాచారం తెలుసుకునేందుకు ప్రత్యేక యాప్‌ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చిందన్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్‌ని డౌన్‌లోడ్ చేసుకుని ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలన్నారు. ఈ యాప్ ఆధారంగా మద్యం సీసాపైనున్న క్యూ ఆర్ కోడ్‌ని స్కానింగ్ చేసి మద్యం ఎక్కడ తయారైంది? బ్రాండ్ పేరు? ఎక్కడ నుంచి వచ్చింది? ధర వివరాలు ప్రత్యక్షమవుతాయన్నారు. ఈ యాప్‌ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

సీహెచ్‌సీని తనిఖీ చేసిన డీసీహెచ్‌ఎస్

ముంచంగిపుట్టు, అక్టోబరు 16, (ఆంధ్రజ్యోతి): స్థానిక సామాజిక ఆరోగ్య కేంద్రం(సీహెచ్‌సీ)ని డీసీహెచ్‌ఎస్ డాక్టర్ నీలవేణి గురువారం తనిఖీ చేశారు. వార్డులలోకి వెళ్లి రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అలాగే, ఆదినారాయణ అనే గిరిజనుడు సకాలంలో వైద్య సేవలు అందక సీహెచ్‌సీలో బుధవారం మృతి చెందాడనే విషయం వివిధ పత్రికల్లో రావడంతో దానిపై ఆమె ఆరా తీసినట్లు తెలిసింది. సీహెచ్‌సీలో ఆదినారాయణ మృతిపై వైద్యులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక సమావేశంలో వివరాలు సేకరించి, కొంత మంది వైద్య సిబ్బంది నుంచి వారి అభిప్రాయాలను లెటర్ రూపంలో తీసుకున్నారు. ప్రస్తుతం అంబులెన్స్ పరిస్థితిపై అడిగి తెలుసుకున్నారు. రోగులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని నీలవేణి సూచించారు. జిల్లా స్థాయి అధికారి తనిఖీ రహస్యంగా ఉంచడం పలు విమర్శలకు తావిస్తోంది.

ఉపయోగం లేని మొక్కలు సరఫరా చేస్తే ఎలా?

» ఉపాధి ఏపీఎంను నిలదీసిన వైస్ ఎంపీపీ, సభ్యులు

» వాడీవేడిగా ముంచంగిపుట్టు మండల సమావేశం

» వైద్య, సాగునీటి శాఖలపై ధ్వజం


ఏపీఎం వెంకటేశ్వర్లును నిలదీస్తున్న వైస్ ఎంపీపీ సత్యనారాయణ

ముంచంగిపుట్టు, అక్టోబరు 16, (ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పథకం ద్వారా అందిస్తున్న చిన్నపాటి సిల్వర్ మొక్కలతో ఏమాత్రం ప్రయోజనం లేకుండా ఉందని ఏపీఎం వెంకటేశ్వరులను స్థానిక వైస్ ఎంపీపీ పి.సత్యనారాయణ, పలువురు సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు నిలదీశారు. ఎంపీపీ ఎ.సీతమ్మ అధ్యక్షతన మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. పంచాయతీలకు పంపిణీ చేస్తున్న సిల్వర్ మొక్కలు కేవలం ఐదు సెంటీమీటర్ల ఎత్తు దాటడంలేదని, కనీసం 50 సెంటీమీటర్లు ఎత్తు గల, నాణ్యమైన మొక్కలను పంపిణీ చేయాలని సభ్యులు కోరారు. జాబ్‌కార్డు దారులు ఈకేవైసీ చేయించుకోవాలని, వీరికే ఉపాధి పనులు కల్పిస్తామని ఈ సందర్భంగా ఏపీఎం చెప్పారు. ఎంఈవో కృష్ణమూర్తి మాట్లాడుతూ మండల పరిధిలో నూతనంగా 66 మంది ఉపాధ్యాయులు నియమితులయ్యారన్నారు. 43 పాఠశాలల నూతన భవనాల నిర్మాణం పనులకు నిధులు మంజూరయ్యాయన్నారు. బరడ, రంగబయలు పంచాయతీల్లో పాఠశాలల్లో ఉ పాధ్యాయులను నియమించాలని సర్పంచులు ఎంఈవోని కోరారు. వైస్‌ఎంపీపీ మాట్లాడుతూ, లబ్బూరు ఏకలవ్య పాఠశాల నిర్మాణం పనులు పూర్తి కాకుండానే, అసౌకర్యాల మధ్య ప్రారంభోత్సం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు విద్యాశాఖ, ట్రైబల్ వెల్ఫేర్ ఇంజనీరింగ్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళతానని ఎంపీడీవో ధర్మారావు అన్నారు. కిలగాడ పీహెచ్‌సీలో వైద్యులు సమ్మెలో ఉన్నారని, అయినా, రోగులు ఇ బ్బంది లేకుండా వైద్య సేవలందిస్తున్నామని సీహెచ్‌వో సౌరపుడు తెలిపారు. సమావేశానికి సీహెచ్‌సీ వైద్యులు గైర్హాజరుపై సభ్యులు అధికారులను ప్రశ్నించారు. లబ్బూరు ఆస్పత్రిలో అంబులెన్స్ వైద్యాధికారి రాకపోకలు సాగించేందుకు వాడుకుంటున్నారని సభ్యులు ఆరోపించారు. సీహెచ్‌సీకి వచ్చే రోగులకు సకాలంలో అందించాలన్నారు అంబులెన్స్‌లు కండీషన్‌లో ఉండే విధంగా చూడాలని సభ్యులు డిమాండ్ చేశారు. అలాగే పలు సచివాలయాల్లో సిబ్బంది నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని సభ్యులు ఎంపీడీవో దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే అంగన్‌వాడీ భవనాలకు మరమ్మతులు చేపట్టాలని సీడీపీవో విమల కుమారికి సభ్యులు తెలిపారు. రీ సర్వే చేపట్టి నెలలవుతున్నా నేటికీ రైతులకు భూ పట్టాలు ఎందుకు అందించలేదని రెవెన్యూ అధికారులను ప్రశ్నించారు. గ్రామీణ బ్యాంకు భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని ఇవ్వలేకపోవడం విచారకరమని అన్నారు. అనంతరం ఏవో మురళీకృష్ణ మాట్లాడుతూ రాయతీపై వ్యవసాయ పరికరాలు అందిస్తున్నట్టు చెప్పారు. వర్షాలకు దెబ్బతిన్న వరికి నష్టపరిహారం అందే విధంగా చూడాలని ఏవోను సభ్యులు కోరారు. భారీ వర్షాలతో గ్రామాల్లోని పంట పొలాల గట్లు వరదనీటి ఉధృతికి కొట్టుకుపోయాయని, అయినా, ఇరిగేషన్ అధికారుల జాడ కానరావడంలేదని ఆరోపించారు. అనంతరం విద్యుత్ శాఖ ఏఈ సురేశ్ మాట్లాడుతూ ఎక్కడైనా విద్యుత్ సమస్యలు తలెత్తితే తన దృష్టికి తీసుకురావాలని చెప్పారు. పంచాయతీలకు సంబంధించి విద్యుత్ బిల్లులు మాత్రం రూ.20లక్షలు దాటి వస్తుందని పలువురు సభ్యులు ఆవేదన వ్యక్తంచేశారు. సొలగంపుట్టు, దొమినిపుట్టు ప్రమాద స్థితిలో ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించాలని ఆయా గ్రామాల ప్రతినిధులు కోరారు. గ్రామాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించాలని, లక్ష్మీపురం, బుంగాపుట్టు, సుజనకోట తదితర ప్రాంతాలకు బస్సు సర్వీసులను నడపాలని, ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు, రహదారుల మరమ్మతు పనులకు చొరవ చూపాలని సభ్యులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

హైడ్రో ప్రాజెక్టుపై ఆందోళన వద్దు: ఎస్ఐ


గిరిజనులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీనివాసరావు

అనంతగిరి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని వాలసీ, వేంగడ పంచాయతీలోని పలు గ్రామాల్లో స్థానిక ఎస్ఐ డీ.శ్రీనివాసరావు గురువారం పర్యటించి హైడ్రా పవర్ ప్రాజెక్టుపై గిరిజనులకు అవగాహన కల్పించారు. ఈ ప్రాజెక్టు ఆందోళన చెందనవసరం లేదని, అపోహలు వీడాలని కోరారు. స్థానిక గిరిజనుల అమోదం లేకుండా ఎటువంటి ప్రాజెక్టులకు చర్యలు చేపట్టరని అవగాహన కల్పించారు. దీనిపై తప్పుడు ప్రచారాలు మానుకోవాలన్నారు. అలాగే గంజాయి సాగు, రవాణాకు దూరంగా ఉండాలని, అసాంఘిక కార్యకలాపాలకు జోలికిపోవద్దన్నారు. యువత ఉద్యోగాలపై దృష్టిసారించాలన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన


గూడెంకొత్తవీధిలో మానవహారం నిర్వహిస్తున్న పోలీసులు, గ్రామస్థులు

గూడెంకొత్తవీధి, అక్టోబరు 16 , (ఆంధ్రజ్యోతి) : గూడెంకొత్తవీధిలో గురువారం స్థానిక ఎస్ఐ కె. సురేశ్ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పోలీస్‌స్టేషన్ నుంచి సంతబయలు వరకు గ్రామస్థులతో కలిసి పోలీసులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం సెంటర్‌లో మానవహారంగా నిల్చున్నారు. ఎస్ఐ సంతకు వచ్చిన గిరిజనులకు సైబర్ నేరాలు, ఆన్ లైన్ మోసాలపై అవగాహన కల్పించారు.

‘అక్రమ కేసు నమోదుతో ఇక్కట్లు’

పాడేరురూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించడంతో కోర్టులు చుట్టూ ప్రదక్షణలు చేస్తున్నామని టీడీపీ డివిజన్ నాయకుడు, దారెల పంచాయతీ సర్పంచ్ పాంగి పాండురంగస్వామి ఆవేదన వ్యక్తంచేశారు. గురువారం స్థానిక ప్రథమ శ్రేణి జుడీషియల్ కోర్టుకు హాజరైన ఆయన విలేకరులతో మాట్లాడుతూ హుకుంపేట మండలం ఒంటిపాకకు చెందిన గుజ్జెలి కనక అనే మహిళ వైద్య ఉద్యోగి వల్ల 2019లో వైసీపీ ప్రభుత్వ హయాంలో పాడేరులో మృతి చెందినట్టు చెప్పారు. కనకకు న్యాయం చేయాలని కోరినందుకు తమపై అక్రమ కేసులు బనాయించిందన్నారు. మృతురాలు కనక కేసుపై సమగ్ర విచారణ కూడా చేపట్టలేదని ఆయన ఆరోపించారు.

25 వరకు ఈ-క్రాప్ నమోదు: ఏడీఏ


చింతపల్లిలో వరి పొలాలను పరిశీలిస్తున్న ఏడీఏ బీవీ తిరుమలరావు

చింతపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గిరిజన రైతులు ఈనెల 25లోగా ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలని స్థానిక వ్యవసాయ సహాయక సంచాలకులు బీవీ తిరుమలరావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో పొలాలను పరిశీలించిన ఏడీఏ రైతులకు ఈక్రాప్ బుకింగ్ ప్రాధాన్యం వివరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రతి రైతు విధిగా నిర్ణీత సమయంలోగా ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. వీరికి మాత్రమే ప్రభుత్వ రాయితీలు, పథకాలు అందుతాయన్నారు. అన్నదాత సుఖీభవ, రాయితీ ఎరువులు, విత్తనాలు, యంత్రాలు, పంట బీమా పొందాలంటే రైతులు తప్పనిసరిగా ఈ-క్రాప్ బుకింగ్ చేయించుకోవాలన్నారు. పంట రుణాలు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ అధికారి టి. మధుసూదనరావు పాల్గొన్నారు.

మూర్ఛ వ్యాధితో విద్యార్థి మృతి

కొయ్యూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మూర్ఛ వ్యాధి బారిన పడి స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న సప్పగెడ్డ ప్రేమ్ కుమార్ (14) బుధవారం అర్ధరాత్రి దాటాక స్వగ్రామమైన కాకరపాడులో మృతి చెందాడు. విద్యార్థి కుటుంబీకులు అందించిన వివరాలివి...బుధవారం పాఠశాలకు హాజరైన ప్రేమ్‌కుమార్ సాయంత్రం చెల్లితో కలసి కాకరపాడులోని ఇంటికి హుషారుగా వెళ్లాడు. రాత్రి 12 గంటల దాటాక నిద్రలో ఫిట్స్ వచ్చాయి. సమయానికి తల్లితండ్రులు అర్జునరావు, గంగా భవానీ ఇంటి వద్ద అందుబాటులో లేరు. అమ్మమ్మ ప్రేమ్‌కుమార్‌కు ఫిట్స్ వచ్చిన విషయాన్ని గుర్తించక పోవటంతో నిద్రలోనే మృతి చెందాడు ఉదయం చూసేసరికి విగత జీవిగా పడి ఉండటాన్ని గుర్తించి చుట్టం చూపునకు వెళ్ళిన తల్లితండ్రులకు సమాచారమందించారు. ఇన్‌చార్జి హెచ్‌ఎం గాంధీతో పాటు సిబ్బంది, తోటి విద్యార్థులు కాకరపాడు వెళ్లి ప్రేమ్‌కుమార్ మృదేహానికి నివాళి అర్పించి తల్లితండ్రులను ఓదార్చారు. ఉన్న ఒక్కగానొక్క కొడుకు అకాల మరణంతో తల్లి తండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు.

‘హైడ్రో పవర్ ప్రాజెక్టు వద్దు’

చింతపల్లి, అక్టోబరు 16, (ఆంధ్రజ్యోతి): హైడ్రో పవర్ ప్రాజెక్టు, పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుల పేరుతో గిరిజన భూములను బడా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టడం తగదని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షుడు, హైడ్రోపవర్ ప్రాజెక్టు ఎర్రవరం కన్వీనర్ బోనంగి చిన్నయ్య పడాల్ ఆగ్రహం వ్యక్తం చేసారు. గురువారం ఎర్రవరం హైడ్రోపవర్ ప్రాజెక్టు బాధిత గిరిజనులతో కలసి గ్రామంలో హైడ్రో ప్రాజెక్టులకు సంబంధించిన జీవోలు తక్షణమే వెనక్కి తీసుకోవాలన్నారు. ప్లకార్డులు పట్టుకుని, కళ్లకు నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. హైడ్రోపవర్ వ్యతిరేక పోరాట కో కన్వీనర్ గూడెపు రాజు, వెంకటేశ్వరులు, కృష్ణంరాజు, గోపీ, చిన్నరాజు తదితరులుపాల్గొన్నారు.

డుంబ్రిగుడ: ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టులను రద్దు చేయాలని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో కళ్లకు నల్ల రిబ్బన్లతో గిరిజనులు గురువారం నిరసన తెలియజేశారు. గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి. సూర్యనారాయణ మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన గిరిజన చట్టాలను ఉల్లంఘించడం సరికాదన్నారు.

బాలికల హక్కుల పరిరక్షణ అందరి బాధ్యత

అనంతగిరి, అక్టోబర్ 16 (ఆంధ్రజ్యోతి): బాలికల హక్కులను, చట్టాలను పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని స్థానిక జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో సుగుణ ఆధ్వర్యంలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం, 8వ రాష్ట్ర పోషణమాసోత్సవాలను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ బాలికలకు ప్రత్యేక హక్కులు, చట్టాలు ఉన్నాయని, వాటిపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాలురతో సమానంగా అన్ని రంగాల్లో రాణించాలన్నారు. బాల్యవివాహాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రూతు, టీడీపీ నాయకులు సుబ్బారావు, జనసేన నాయకులు మురళి, సూపర్‌వైజర్ సంతోషికుమారి, సునీత, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీటీసీ సభ్యుడు గంగరాజు

డుంబ్రిగుడ: స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం వారికి తగు జాగ్రత్తలు, వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. ఈకార్యక్రంలో ఐసీడీఎస్ సీడీపీవో ఎస్తేరురాణి,ప్రధానోపాధ్యాయిని భవానీ, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

పోషణ మహా కార్యక్రమం

పెదబయలు: స్థానిక వెలుగు కార్యాలయంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గురువారం గర్భిణులు, బాలింతలకు పోషణ మహా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో స్రవంతి మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని సద్వినియో గం చేసుకోవాలన్నారు. 1000 రోజుల సం రక్షణను వివరించారు. గర్భిణీగా 270 రో జులు, అనంతరం పిల్లలను సంరక్షిస్తే మాతృశిశు మరణాలు తగ్గించవచ్చని అన్నా రు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గంగాధర్, పాల్గొన్నారు.

స్థానిక కేజీబీవీలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినసోత్సవం పురస్కరించుకుని సీడీపీవో స్రవంతి ఆధ్వర్యంలో విద్యార్థినులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఎంపీడీఓ శ్యామ్ సుందర్, ఏవో పూర్ణయ్య, సర్పంచ్ గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.


వ్యాసచరన పోటీల్లో గెలుపొందిన విద్యార్థినులు


డుంబ్రిగుడలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

గిరిజనుల సంక్షేమానికి కృషి: డీఎస్పీ


వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ షహబాజ్ మహ్మద్

జి.మాడుగుల, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : గిరిజనుల రక్షణ, సంక్షేమానికి పోలీస్ శాఖ కృషి చేస్తోందని పాడేరు డీఎస్పీ షేక్ షహబాజ్ మహ్మద్ పేర్కొన్నారు. మండలంలోని మారుమూల మద్దిగరువులో గురువారం పోలీస్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మెగా వైద్యశిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. విశాఖ కేర్, మహాత్మా గాంధీ హాస్పిటల్స్ వైద్యుల సమక్షంలో నిర్వహించిన వైద్యశిబిరంలో విశేషంగా స్పందన లభించింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, గిరిజనుల అనారోగ్యంతో సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన క్రమంలో ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి గ్రామంలో వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సుమారుగా 700 మంది గిరిజనులు పాల్గొని వివిధ వైద్య పరీక్షలు చేసుకున్నట్టు స్థానిక ఎస్ఐ షణ్ముఖరావు తెలిపారు. ముందు డీఎస్పీ, ఎంపీపీ అప్పలరాజు, సీఐ శ్రీనివాసరావు కలిసి వైద్యశిబిరాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, స్థానిక నేతలు వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

‘సెల్ ఫోన్ల వాడకానికి దూరం కావాలి’


మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాజు

పాడేరురూరల్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు సెల్ ఫోన్‌లకు దూరంగా ఉంటూ చదువుపై శ్రద్ధ వహించాలని నర్సీపట్నం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎస్.రాజు సూచించారు. స్థానిక ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.వి.చిట్టిబ్బాయి అధ్యక్షతన ఈ ఏడాది డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరిన విద్యార్థులకు డిగ్రీ కోర్సులు, కొత్త నైపుణ్యాలపై గురువారం కళాశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు సోషల్ మీడియాకు దూరంగా ఉండి కెరీర్‌పై దృష్టి సారిస్తే భవిష్యత్తు బాగుంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్కిల్ హబ్స్‌ను నిరంతరం వినియోగించుకోవాలన్నారు. విద్యకు మాత్రమే విద్యార్థుల దిశా దశను మార్చగల సత్తా ఉంటుందన్నారు. కాలం వృథా చేయకుండా నైపుణ్యాలను నేర్చుకోవాలని సూచించారు. అరకు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.భరత్‌కుమార్ నాయక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్. టీఎన్.రసూల్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ ఆఫీసర్ జి.గౌరీశంకరరావు విద్యార్థులకు పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులున్నారు.

రహదారి పనులకు శంకుస్థాపన


కె కొడిసింగి గ్రామంలో రహదారి పనులను ప్రారంభిస్తున్న సర్పంచ్ వీరేంద్రప్రసాద్

గూడెంకొత్తవీధి, అక్టోబరు 16 , (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం లక్కవరపుపేట పంచాయతీ పరిధిలోని కె కొడిసింగి గ్రామంలో గురువారం గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను సర్పంచ్ కంకిపాటి వీరేంద్ర ప్రసాద్ ప్రారంభించారు. పంచాయతీ నిధుల నుంచి గ్రావెల్ రోడ్డుకు నిధులు మంజూరు చేసినట్లు సర్పంచ్ ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

తూకంతో సరుకులు అందించాలి


తహసీల్దారుకు వినతి ఇస్తున్న రేషన్‌షాపు డీలర్లు

కొయ్యూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి సక్రమ తూనికలతో బియ్యం, నిత్యావసర సరకులందించేలా పకడ్బందీ చర్యలు చేపట్టాలని రేషన్ డీలర్లు తహసీల్దారు ప్రసాద్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ నెల నుం చి ప్రభుత్వం రేషన్‌షాపుల లావాదేవీలు ఆన్‌లైన్ విధానం అమలు చేయడంతో డీలర్లుకు, లబ్ధిదారులకు అన్ని విధాల న్యాయం జరుగుతుందన్నారు. తూనికలు తేడా లేకుండా ఉండాలంటే ఎంఎల్ఎస్ పాయింట్ నుంచి సరఫరా జరిగే సరకులు సక్రమ తూకాలతో సరఫరా జరిగేలా చూడాలని డీలర్లు వినతిలో కోరారు. ఈ విషయమై తహసీల్దారు ఇకపై తగిన పర్యవేక్షణతో సరకులు సరఫరాకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

సీలేరు ఎస్ఐగా ఎండీ యాసిన్



సీలేరు, అక్టోబరు 16 , (ఆంధ్రజ్యోతి): జీకేవీధి మండలం సీలేరు ఎస్ఐగా ఎండీ యాసిన్ గురువారం బాధ్యతలు చేపట్టారు. శ్రీకాకుళం జిల్లాలో హిరమండలం ఎస్ఐగా పని చేసిన ఈయన బదిలీపై ఇక్కడ నియమితులయ్యారు. ఇంతవరకు సీలేరు ఎస్ఐగా కొనసాగిన రవీంద్రను పాడేరు స్పెషల్ బ్రాంచికి బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ ఆదేశాలు జారీ చేశారు.

పాఠశాల ఆవరణలో చికెన్ సెంటర్ షెడ్ తొలగింపు

కొయ్యూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఐటీడీఏ పీవో ఆదేశాల మేరకు స్థానిక ప్ర భుత్వ ఉన్నత పాఠశాల ఎదురుగా నిర్వహిస్తున్న చికెన్ సెంటర్ షెడ్డును గురువారం రెవెన్యూ అధికారులు తొలగించారు. చికెన్ షాపు నిర్వహకుడు పాఠశాల విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించటం, మాట్లాడటం వంటి చర్యలకు పాల్పడటంతో పాటు రాత్రి సమయాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడు తున్నాడని గత వారంలో మండల పర్యటనకు విచ్చేసిన ఐటీడీఏ పీవోకు పలువురు తల్లితండ్రులు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన విచారణ చేపట్టి షెడ్డు తొలగించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ క్రమంలో తహసీల్దారు ఆదేశాల మేరకు గురువారం వీఆర్‌వో సత్యనారాయణ, పాఠశాల విద్యాకమిటీ చైర్మన్ రామూర్తితో పాటు పలువురు సిబ్బంది, విద్యార్థుల తల్లితండ్రులు వెళ్లి చికెన్ సెంటర్ షెడ్డు తొలగించారు.

సిగినాపల్లి రంగురాళ్ల క్వారీ కాంక్రీట్‌తో పూడ్చివేత: డీఎఫ్‌వో

చింతపల్లి, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పెదవలస అటవీశాఖ రేంజ్ పరిధిలోనున్న సిగినాపల్లి క్వారీని సిమ్మెంట్ కాంక్రిట్‌తో పూడ్చివేసినట్టు స్థానిక డివిజనల్ ఫారెస్టు అధికారి వైవీ నరసింహరావు అన్నారు. గురువారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రెండు నెలలుగా ఈ రంగురాళ్ల క్వారీ వద్ద వ్యాపారులు, కూలీలు తవ్వకాలు నిర్వహించేందుకు ప్రయత్నిస్తున్నారన్నారు. వీటిని కట్టడి చేసేందుకు అటవీశాఖ ఉద్యోగులు 24గంటలు గస్తీ నిర్వహిస్తున్నారన్నారు. క్వారీలో ప్రధానంగా తవ్వకాల కోసం తీసిన గొయ్యిలను గతంతో గాజుపెంకులు, మట్టి, రాళ్లతో పూడ్చివేశామన్నారు. క్వారీలో అటవీశాఖ ఉద్యోగుల గస్తీ, 144, 165 సెక్షన్లు యథవిధిగా కొనసాగుతాయన్నారు. అటవీశాఖ సెక్షన్ అధికారి నూకరాజు, ఎఫ్‌బీవో గోపి పాల్గొన్నారు.

జోగంపేటలో గౌరీపరమేశ్వరుల ఉత్సవం



గౌరీపరమేశ్వరులను దర్శించుకుంటున్న నాయకులు

గొలుగొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని జోగంపేటలో గౌరీపరమేశ్వరుల వేడుకలకు శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి తొలుత పొలం నుంచి వరిదుబ్బును మేళతాళాలు నడుమ తీసుకువచ్చారు. ఆర్ఎస్ఆర్ కాలనీ నుంచి రామాలయం వరకూ ఊరేగింపు జరిపారు. అనంతరం రామాలయంలో ఏర్పాటు చేసి కార్తీకమాసం నుంచి ఫిబ్రవరి నెల వరకూ ఆది దంపతులైన గౌరీపరమేశ్వరులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు సుర్ల బాబ్జీ, చిటికెల వరహాలబాబు, స్థానిక నాయకులు స్వామినాయుడు, గుడివాడ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంతర్జాతీయ బాలికా దినోత్సవం



విద్యార్థినులకు జీకే పుస్తకాలు అందజేస్తున్న సీడీపీవో జీవీ రమణ, తదితరులు

మాకవరపాలెం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఇక్కడి కేజీబీవీలో గురువారం అంతర్జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సీడీపీవో జీవీ రమణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బాలిక సాధికారత, విద్య, ఆరోగ్యం, సమాన అవకాశాలు తదితరాలను వివరించారు. అనంతరం వ్యాస రచన, సాంస్కృతిక, ఆటల పోటీలు నిర్వహించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయిసుధ, ఎంఈవోలు అచ్యుతరావు, పీఎస్ఎన్ మూర్తి, హెచ్ఎం త్రివేణి తదితరులు పాల్గొన్నారు.

శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షల పుస్తకాల వితరణ



గ్రంథాలయానికి పుస్తకాలు అందజేస్తున్న దమయంతి

నర్సీపట్నం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : పట్టణం లోని శాఖా గ్రంథాలయా నికి పోటీ పరీక్షల పుస్తకా లను విశ్రాంత పీడీ ఎంవీడీవీ ప్రసాద్ సమకూర్చారు. ఈ మేరకు గురువారం గ్రంథాలయాధికారిణి దమయంతికి పుస్తకాలను అందించారు. పుస్తకాలను భద్రపరచడానికి అల్మారాను కూడా అందించారు. పోటీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఈ పుస్తకాలు చాలా ఉపయోగపడతాయని దమయంతి వివరించారు.

ఆస్తి పన్ను బకాయిలు బారెడు

▸▸ పదేళ్లుగా ప్రభుత్వ కార్యాలయాల నుంచి రావాల్సింది రూ.1.12 కోట్లు ▸▸ రెండు పర్యాయాలు మునిసిపాలిటీ నోటీసులు



ఆస్తి పన్ను వేయడానికి మండల సమాఖ్య భవనం కొలతలు చూస్తున్న సచివాలయం సిబ్బంది

నర్సీపట్నం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): గత పదేళ్లుగా వివిధ ప్రభుత్వ కార్యాలయాలు పురపాలక సంఘానికి చెల్లించాల్సిన ఆస్తి పన్ను బకాయిలు భారీగా పేరుకు పోయాయి. నర్సీపట్నంలో 79 ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. ఈ భవనాలకు సంబంధించిన ఆస్తి పన్ను బకాయిలు రూ.1.12 కోట్లు చెల్లించాల్సి ఉంది. దీంతో మునిసిపాలిటీ రెవెన్యూ అధికారులు రెండు పర్యాయాలు నోటీసులు పంపారు. ఆయా శాఖ అధికారులు బడ్జెట్ లేదని సమాధానం చెబుతున్నారు. దీంతో ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేయలేదన్న వివరాలు అందజేయాలని కోరుతున్నారు. పన్ను బకాయిల విషయంలో మునిసిపల్ పరిపాలనా విభాగం కమిషనర్ కూడా చర్యలు తీసుకుంటున్నారు. దీనికితోడు కొత్త ప్రభుత్వ భవనాలను గుర్తించడానికి సచివాలయ సిబ్బంది సర్వే చేస్తున్నారు. కొత్త భవనాలు గుర్తించి ఆస్తి పన్ను పరిధిలోకి తీసుకు వస్తున్నారు.

మహిళ ఆనందమే కుటుంబానికి వెలుగు



గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపిన నాయకులు, అధికారులు

నాతవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆయా కుటుంబాలు ఆనందంగా ఉంటాయని తాండవ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ కరక సత్యనారాయణ అన్నారు. ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఎనిమిదో రాష్ట్రీయ పోషణ మాసోత్సవాలు గురువారం ముగిసిన సందర్భంగా ముఖ్య అతిథిగా మాట్లాడారు. అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామాలలో గర్భిణులు, బాలింతలు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముఖ్యంగా మహిళలు వారి ఆరోగ్య పరిరక్షణకు పెద్దపీట వేయాలని సూచించారు. అనంతరం ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి గౌరీ, నాయకులు, అధికారులు గర్భిణులకు సామూహిక సీమంతాలు జరిపారు. అలాగే పౌష్టికాహారంపై ఏర్పాటు చేసిన స్టాళ్లను తిలకించారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా వివిధ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సాగిన లక్ష్మణమూర్తి, టీడీపీ మండల అధ్యక్షుడు నందిపల్లి వెంకటరమణ, ఎంపీడీవో సత్యశ్రీనివాస్, మండల పరిషత్ పరిపాలనాధికారి పి.పార్థసారథి, ఎంఈవోలు బ్రహ్మాజీ కె.వరహాలబాబు గన్నవరం పీఏసీఎస్ చైర్మన్ సింగంపల్లి సన్యాసిదేముడు ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కొంద్రు మరిడియ్య, రాజాన వీరసూర్యచంద్ర, మాజీ ఎంపీపీలు పారుపల్లి కొండబాబు ఎన్.విజయ్‌కుమార్ నర్సీపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ వెలగ వెంకట కృష్ణారావు, మండల తెలుగు యువత అధ్యక్షుడు పోలుపర్తి సాయి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు విజయకుమారి నాగజ్యోతి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి సర్పంచులు, కార్యదర్శులకు శిక్షణ

గొలుగొండ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : గ్రామ పంచాయతీల్లో సంపద సృష్టించేందుకు రెండు రోజుల పాటు సర్పంచులు, గ్రామ కార్యదర్శులకు శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్టు ఇన్‌చార్జి ఎంపీడీవో ఉలబాల శ్రీనివాసరావు తెలిపారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో శుక్ర, శనివారాల్లో ఈ శిక్షణ శిబిరాలు కొనసాగుతాయన్నారు. అనంతరం గ్రామాల్లో సంపద సృష్టిపై ప్రభుత్వం చర్యలు చేపట్టినట్టు చెప్పారు.

ఎన్ఎంఎంఎస్ స్టడీ మెటీరియల్ వితరణగా అందజేత

నర్సీపట్నం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : ఇక్కడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ఉపయోగపడే పుస్తకాలను జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో సమకూర్చారు. వీటిని మండల విద్యాశాఖాధికారి తలుపులుకు గురువారం అందజేశారు. మెంటల్ ఎబిలిటీ, స్టడీ మెటీరియల్ పుస్తకాలను జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు త్రిమూర్తులు రెడ్డి ఎంఈవోకి అందజేశారు. ఈ పుస్తకాలు ఎంతో ఉపయోగపడతాయని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సూచించారు. స్టడీ మెటీరియల్ అందజేసిన మాజీ ఎమ్మెల్సీ, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేఎస్ లక్ష్మణరావుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

నేటి నుంచి సర్పంచులు, ఎంపీటీసీలకు శిక్షణ తరగతులు

నాతవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులకు ఇక్కడి మండల పరిషత్ కార్యాలయంలో శుక్ర, శనివారాల్లో శిక్షణ తగతులు నిర్వహించనున్నామని ఎంపీడీవో ఎం. సత్యశ్రీనివాసు తెలిపారు. గ్రామాల అభివృద్ధి, సంపద కేంద్రాల నిర్వహణ తదితరాలపై వివరిస్తామన్నారు.

దుగ్గాడ-వేములపూడి రోడ్డులో తుప్పలతో తిప్పలు



దుగ్గాడ- వేములపూడి రోడ్డులో పిచ్చిమొక్కలు

నర్సీపట్నం అర్బన్, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి) : మండలంలోని దుగ్గాడ- వేములపూడి రహదారిలో ప్రయాణానికి వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ రోడ్డుకు ఇరువైపులా పిచ్చిమొక్కలు ఏపుగా పెరిగిపోయాయి. ఎప్పటికప్పుడు వాటిని తొలగించకపోవడంతో వాహనాలపై వెళుతున్నవారు అవస్థలకు గురవుతున్నారు. గత ఏడాదిగా ఇదే పరిస్థితి ఉన్నా అధికారులు పట్టించుకోక పోవడంపై అంతా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎరకన్నపాలెం, వేములపూడి, అమలాపురం, మెట్టపాలెం గ్రామాలకు వెళ్లాలంటే ఇదే ప్రధాన రహదారి. కొన్ని చోట్ల తుప్పలు కారణంగా రహదారికి అడ్డుగా పెరిగిపోతండడంతో తరచూ చిన్నిచిన్న ప్రమాదాలు జరుగుతున్నాయి. రాత్రి వేళ ప్రయాణం మరింత కష్టంగా ఉందని అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తుప్పలను తొలగించాల్సిందిగా అంతా కోరుతున్నారు.

పంచారామాలకు ప్రత్యేక సర్వీసులపై దృష్టి



డిపో అధికారులతో మాట్లాడుతున్న డీపీటీవో ప్రవీణ

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): కార్తీక మాసం ప్రారంభంకానున్న సందర్భంగా జిల్లాలోని రెండు డిపోల నుంచి పంచారామాలకు ప్రత్యేక సర్వీసులు నడిపేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆర్టీసీ డీపీటీవో వి.ప్రవీణ ఆదేశించారు. గురువారం తన కార్యాలయంలో అనకాపల్లి, నర్సీపట్నం డీఎంలు, సీఐలతో ఆమె సమావేశమయ్యారు. ఈ నెల 26న, నవంబరు రెండు, తొమ్మిది, 16 తేదీల్లో పంచారామాలైన అమరావతి, భీమవరం, పాలకొల్లు, ద్రాక్షారామం, సామర్లకోటకు సర్వీసులు సిద్ధం చేయాలన్నారు. ఆన్‌లైన్ బుకింగ్ సౌకర్యం కూడా అందుబాటులోకి తీసుకురావాలని ఆమె సూచించారు. అనంతరం విలేకరులతో మాట్లా డుతూ ఈ క్షేత్రాలకు ఆల్ట్రా డీలక్స్ బస్సులను అందుబాటులోకి తీసుకువస్తున్నామన్నారు. గ్రూపుల వారీగా ఈ పంచారామాలకు ఎవరైనా వెళ్లేందుకు ముందుకు వస్తే బస్సు సౌకర్యం అందుబాటులోకి తీసుకువస్తామని చెప్పారు. కార్తీకమాసం పిక్నిక్‌లకు కూడా స్పెషల్ బస్సులు వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అలాగే శబరిమలైకు కూడా బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. అనకాపల్లి కాంప్లెక్స్‌లోకి దూర ప్రాంతాలకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ బస్సులు ప్రయాణికులకు అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని ఈడీ దృష్టికి తీసుకువెళ్లామన్నారు. కాంప్లెక్స్ ఆవరణలో వర్షపునీరు నిలిచిపోకుండా ఉండేందుకు ఔట్‌లెట్ సౌకర్యం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే ఎమ్మెల్యే దృష్టి సారించారని ఆమె వివరించారు. సమావేశంలో అనకాపల్లి, నర్సీపట్నం డిపోల మేనేజర్లు కె.హను మశ్రీ, ధీరజ్, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

మండల టీడీపీ మాజీ అధ్యక్షుడు నూకరాజు మృతి



ఆర్లె నూకరాజు (ఫైల్)

రావికమతం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకుడు, పార్టీ మండల మాజీ అధ్యక్షులు ఆర్లె నూకరాజు (68) గురువారం మృతి చెందారు. నూకరాజు టీడీపీ ఆవిర్భావం నుంచి ఉన్నారు. ఆ పార్టీలో ముఖ్య నాయకునిగా ముఖ్య పాత్ర పోషించారు. గర్నికం పాల సంఘం అధ్యక్షునిగా పదేళ్ల పాటుపని చేశారు. విశాఖ డెయిరీ డైరెక్టర్‌గా, గ్రామ సర్పంచ్‌గా సేవలందించారు. మండల టీడీపీ అధ్యక్షునిగా పార్టీ బలోపేతానికి పాటుపడ్డారు.నూకరాజు కుమార్తె జడ్పీటీసీ సభ్యురాలిగా ప్రజలు గెలిపించారు. గ్రామంలో బాల చెంచమ్మతల్లి తీర్థ మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈయన కొంత కాలంగా అనారోగ్యంతో ఇంటికే పరిమితమయ్యారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. వీరిలో పెద్ద కుమారుడు గతంలో మృతి చెందగా, చిన్న కుమారు గోవింద ప్రస్తుతం పెద్దేరు జలాశయ ఆయకట్టు ఉపాధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. ఎమ్మెల్యే కేఎస్ఎన్ రాజు, జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి పీవీఎస్ఎన్ రాజు,విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, టీడీపీ మండల అధ్యక్షులు కోమటి శంకరరావు ,మాజీ అధ్యక్షులు రాజాన కొండనాయుడు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రౌతు సత్యనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, టీడీపీ కార్యకర్తలు, బిజెపి, జనసేన, వైసీపీ నాయకులు తదితరులు నూకరాజు భౌతికకాయానికి నివాళలర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



నూకరాజు భౌతిక భాయానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే రాజు, నాయకులు

తుప్పల తొలగింపు



పొంగలిపాకలో రహదారికి ఇరువైపులా తుప్పలు తొలగిస్తున్న గ్రామస్థులు

మాడుగుల రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పొంగలిపాక గ్రామానికి వెళ్లే రోడ్డులో ఇ రువైపులా ఉన్న తుప్పలు, పిచ్చి మొక్కలను గురువారం గ్రామస్థులు స్వచ్ఛందంగా తొలగించారు. పిచ్చి మొక్కలు పెరిగిపోయి రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలో స్థానిక కూటమి నాయకులు నాయని సత్యనారాయణ, ఉండూరు దేముడు, మైచర్ల సన్యాసిరావు, సత్తిబాబు చొరవతో గ్రామస్థులు రోడ్డుకిరువైపులా శుభ్రం చేశారు. కార్యక్రమంలో పోతురాజు, నాగు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాజును కలిసిన పీఏసీఎస్ చైర్‌పర్సన్లు



ఎమ్మెల్యే రాజుని సన్మానిస్తున్న దృశ్యం

బుచ్చెయ్యపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని విజయరామరాజుపేట, పొట్టిదొరపాలెం, బుచ్చయ్యపేట, తురకలపూడి పీఏసీఎస్‌ల పర్సన్ ఇన్‌చార్జిలు గురువారం చోడవరం ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోటా సత్యనారాయణ, డొంకిన అప్పలనాయుడు, దొండా శ్రీను, విరోది సత్తిబాబు, దొడ్డి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటలు,ఆరుతడి పంటలకు ప్రాధాన్యమివ్వాలి

▸▸ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి



విద్యుత్ సమస్యలపై ఎమ్మెల్యేకి వివరిస్తున్న ఎంపీటీసీ ముత్యాలనాయుడు

చీడికాడ, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): భవిష్యత్తులో పండ్లతోటలు, ఆరుతడి పంటల సాగుకు అధిక ప్రాధాన్యత ఇచ్చేలా రైతులను చైతన్యవంతం చేయాలని అధికారులకు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం మండల సర్వసభ్యసమావేశం ఎంపీపీ కురచా జయమ్మ అధ్యక్షతన మండల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఏటా వరిసాగు చేయడంతో రైతులకు లాభంకన్నా నష్టమే ఎక్కువ జరుగుతుందన్నారు. పండ్లతోటలు, ఆరుతడి పంటల సాగుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాయితీ కల్పిస్తున్నాయన్నారు. అనంతరం ఏవో కృష్ణవేణి మాట్లాడుతుండగా, గ్రామాల్లో ప్రమాదవశాత్తు మృతిచెందితే పీఎంకు అనకాపల్లి వెళ్లాల్సి వస్తుందని, చోడవరం పోస్టుమార్టం సౌకర్యం కల్పించాలని ఎంపీటీసీ సభ్యులు షేక్ సూర్యనారాయణ కోరారు. గ్రామాల్లో యూ రియా కొరత ఉందని వైస్ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలపై ఎంపీపీ కురచా జయమ్మ, సభ్యులు పైల ముత్యాలనాయుడు, కసిరెడ్డి సూర్యనారాయణ, పోతల చిన్నంనాయుడులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సమావేశానికి గృహనిర్మాణశాఖ వర్క్ఇన్‌స్పెక్టర్ రావడంతో ఎమ్మెల్యే బండారు మండిపడ్డారు. పెండింగ్‌లో ఉన్న గృహాలను గుర్తించి రద్దుచేయాలని ఎమ్మెల్యే బండారు ఎంపీడీవోని ఆదేశించారు. వరహాపురంలో 2వ అంగన్‌వాడీ టీచర్ రోజా ఉదయం కేంద్రానికి వచ్చి హాజరువేసి ఇంటికి వెళ్లిపోతుందని వైస్ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఎమ్మెల్యే స్పందించి వెంటనే తనిఖీ చేసి మెమో ఇవ్వాలని ఆదేశించారు. చీడిపల్లి పంచాయతీలో మూడు గ్రామాల్లో పాఠశాలలు మూతపడ్డాయని, శిథిలావస్థకు చేరిన భవనాలుతొలగించేందుకు ఉత్తర్వులివ్వాలని సర్పంచ్ కసిరెడ్డి సూర్యనారాయణ సభదృష్టికి తీసుకువెళ్లారు. ఈ సమావేశంలో వైస్ఎంపీపీ కిముడు చిన్నమ్మలు, ఎంపీడీవో వి.హేమసుందర్రావు, తహసీల్దార్ కిషోర్‌లింకన్, మండల పరిషత్ పర్యవేక్షకుడు శ్రీనివాసరావుతోపాటు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేపటి నుంచి చెకుముకి టాలెంట్ టెస్ట్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఈవో పాండురంగారావు, ఉపాధ్యాయులు

చోడవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఈనెల 18నుంచి డిసెంబరు 14 వరకూ పాఠశాలల్లో చెకుముకి టాలెంట్ టెస్టులు ప్రారంభం కానున్నాయని జనవిజ్ఞాన వేదిక మండల కన్వీనర్ వేగి సూర్య ప్రకాశరావు తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ హైస్కూల్‌లో పోస్టర్‌ను ఎంఈవో పాండురంగారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంచే ఈ టాలెంట్ టెస్టులను సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో సూచించారు. సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ, అక్టోబరు 18నుంచి పాఠశాల స్థాయి, మండల స్థాయి పోటీలు నవంబరు 1 నుంచి, 23నుంచి జిల్లా స్థాయిలో పోటీలు ఉంటాయన్నారు. డిసెంబరు 12,13,14ల్లో రాష్ట్రస్థాయి పోటీలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమం హెచ్ ఎం జీ.వీ.లక్ష్మి, హైస్కూల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పట్టాల కోసం గిరిజనుల ఆందోళన

రోలుగుంట, అక్టోబరు 16(ఆంధ్రజ్యోతి): గిరిజన భూములకు రక్షణ కల్పించి సాగులో ఉన్న భూములకు పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ గురువారం రోలుగుంటలో ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. మండలంలోని అర్ల, పిత్రిగెడ్డ, లోసింగి, పెదగరువు, గుర్రాలబైల, కొరుప్రోలు, ఎం పెదపేట, పనసలపాడు, గంగవరం గ్రామాల్లో గిరిజనులు గత 40 ఏళ్లగా అటవీ భూమిల్లో జీడిమామిడి, అపరాలు సాగుచేసుకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. అయినా నేటికీ పట్టాలు ఇవ్వలేదన్నారు. అనంతరం తహసీల్దార్ నాగమ్మకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.గోవిందరావు, చిరంజీవి, కొర్రా కొండబాబు, వివిధ గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

బ్యాంకు లావాదేవీలపై విద్యార్థులకు అవగాహన

రావికమతం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మండలంలో చినపాచిల జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు బ్యాంకు లావాదేవీల నిర్వహణపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రావికమతం కేంద్ర సహకార బ్యాంకులో విద్యార్థులకు సేవింగ్స్ బ్యాంకు, నగదు డిపాజిట్, రికరింగ్ డిపాజిట్, ఫిక్స్ డిపాజిట్, రుణాలు మంజూరు ప్రక్రియ, బ్యాంకు ఖాతాలు ప్రారంభం, బ్యాంకు పాసు బుక్ ఆవశ్యకత, నిర్వహణపై బ్రాంచిమేనేజరు నారాయణ మూర్తి, సిబ్బంది విద్యార్థులకు వివరించారు. ఇండ్రస్ట్రియల్ విజిట్‌లో భాగంగా విద్యార్థులు సందర్శించినట్టు ఆ హైస్కూల్ హెచ్ఎం విజయశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రసాభాసగా మండల సమావేశం



ఇరుపార్టీ ప్రజా ప్రతినిధుల మధ్య వాగ్వాదం

దేవరాపల్లి అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి): మండల సర్వసభ్య సమావేశం రసాభాసగా మారింది. స్థానిక మండల పరిషత్ కార్యాయంలో ఎంపీపీ చింతల బుల్లి.లక్ష్మి అధ్యక్షతన గురువారం సమావేశం జరిగింది. వైసీపీ సర్పంచ్, ఎంపీటీసీలు సమావేశంలో బైఠాయించి నిరసన తెలిపారు. తొలుత ఏవో ఎల్.వై.కాంతమ్మ మాట్లాడుతూ ఈ నెల 25లోగా రైతులు పంట నమోదు చేయాలన్నారు. ఎక్సైజ్ హెచ్‌సీ అప్పలనాయుడు మాట్లాడుతూ గ్రా మా ల్లో సారా అరికట్టినట్టు చెబుతుండగా, ఎ.కొత్తపల్లి సర్పంచ్ చింతల వెంకటరమణ, బి.కింతాడ సర్పం చ్ బూరే బాబూరావు మాట్లాడుతూ బెల్ట్‌షాపుల నిరోధంలో విఫలమయ్యారన్నారు. తమకు సమాచారం ఇస్తే కేసులు పెడతామని హెచ్‌సీ సమాధానమిచ్చారు. తల్లికి వందనం నగదు పూర్తిస్థాయిలో కొంతమంది లబ్దిదారుల ఖాతాల్లో జమ కాలేదని బి.కింతాడ స ర్పంచ్ బాబూరావు తెలిపారు. రైవాడ జలా శయ చైర్మన్ పాత్రునాయుడు, సహకార సంఘం అధ్యక్షులు నాయుడు, గోవింద కలుగజేసుకు న్నారు. ఈ సమయంలో ఎవరి అనుమతితో సమావేశంలోకి వచ్చారని వీరిని కొందరు ప్రశ్నించడంతో ఇరు పార్టీల నేతలు వాగ్వాదానికి దిగారు. నిబంధనలు ప్రకారం ఆహ్వానం పలికినట్టు ఎంపీడీఓ సువర్ణరాజు బదులిచ్చారు. ఎంఈఓ జాబితా తల్లివందనం జిరాక్సు కాపీ ఇవ్వడంతో సభ సద్దుమనిగింది. వైస్ ఎంపీపీ పంచాడ సిం హాచలంనాయుడు, గంగాభవానీ, తహసీల్దార్ లక్ష్మీదేవి, పరిపాలన అధికారి లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ రెడ్డి. లక్ష్మి పాల్గొన్నారు.


జీఎస్టీ 2.0పై ప్రచారం



వాహనదారులతో మాట్లాడుతున్న రవాణా శాఖ అధికారి రాజన్న

చోడవరం, అక్టోబరు16 (ఆంధ్రజ్యోతి):జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలో జీఎస్టీ 2.0పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ రాజన్న వినియోగదారులతో మాట్లాడారు. జీ ఎస్టీ తగ్గింపుతో మోటారు బైకులు , కార్లు ధరలు తగ్గడంతో వినియోగారులకు ఎంతో లాభం చేకూరుతుందన్నారు. ఈ సందర్భంగా స్థానిక ఆటో మొబైల్ షోరూం సిబ్బందితో పాటు, వాహనదారులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎండీవో పీవీఎస్‌జే ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

19న జిల్లాస్థాయి యోగా పోటీలు



యోగా పోటీల ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే రాజుకు అందిస్తున్న నిర్వాహకులు

చోడవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): పతంజలి యోగ కేంద్రం ఆధ్వర్యంలో ఈ నెల 19న నిర్వహించనున్న జిల్లా స్థాయి యోగా పోటీలు నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర యోగా అసోసియేషన్ కార్యనిర్వాహక అధ్యక్షుడు పుల్లేటి సతీశ్ తెలిపారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజును కలిసి ఆహ్వాన పత్రాన్ని అందించారు. ఎనిమిదేళ్ల నుంచి 80 ఏళ్ల వయస్సు వరకు అందరూపాల్గొనవచ్చని సతీశ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఎర్రంశెట్టి చిన్న, గణేశ్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు అండగా పీఆర్‌టీయూ

రావికమతం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ-2025 లో ఎంపికై విధుల్లో చేరిన ఉపాధ్యాయులకు అన్ని రకాల సర్వీసులు అందిస్తూ వారికి అండగా ఉంటామని పీఆర్‌టీయూ ప్రతి నిధులు స్పష్టం చేశారు. మండలంలోని వివిధ పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌లుగా విధుల్లో చేరిన 30 మందిని గురువారం పీఆర్‌టీయు మండలశాఖ తరపున స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు. నూతన ఉపాధ్యాయులకు సర్వీసులు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయు రాష్ట్ర కార్యదర్శి జీపీఎస్ నాయుడు, నాయకులు ఏవీ ప్రకాష్, వి.రాజశేఖర్, శ్రీనివాసరావు, జీకే దొర, మల్లునాయుడు,రమణాజీ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా నిలిపివేత రేపు

చోడవరం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): సబ్‌స్టేషన్ నిర్వాహణ పనులు చేపడుతున్నందున, ఈనెల 18 శనివారం పట్టణంలో శనివారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 3 గంటల వరకూ విద్యుత్ సరఫరా ఉండదని ఈపీడీసీ ఎల్ ఏఈఈ శ్రీనివాసరాజు గురువారం తెలిపారు. వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

కోతకు గురైన రోడ్డు

ముకుందపురం- వంటర్లపాలెం మధ్య పొంచి ఉన్న ప్రమాదం



ముకుందపురం- వంటర్లపాలెం మధ్య రోడ్డు అంచు కోతకు గురై ప్రమాదకరంగా మారిన దృశ్యం

మాడుగుల రూరల్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): వడ్డాది- పాడేరు ఆర్ అండ్‌బీ రోడ్డులో ముకుందపురం నుంచి వంటర్లపాలెం గ్రామానికి వెళ్లే తారురోడ్డు అంచులు కోతకు గురై ప్రమాదకరంగా మారింది. ముకుందపురం నుంచి వంటర్లపాలెం వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర గతంలో తారురోడ్డు వేశారు. అయితే ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు పక్కన ఉన్న కాలువలో నీటి ప్రవాహం ఉధృతితో ఐదారు మీటర్ల పొడవున కోతకు గురైంది. ఇక్కడ ఐదు అడుగుల లోతున గొయ్యి వుంది. పైగా ఇక్కడ రహదారి మలుపు వుండడంతో వాహనాలు ఎదురైనప్పుడు ప్రమాదానికి గురయ్యే అవకాశం వుంది. అధికారులు వెంటనే స్పందించి ఇక్కడ రోడ్డు మరింత కోతకు గురికాకముందే రక్షణ గోడ నిర్మించి నివారణ చర్యలు చేపట్టాలని వంటర్లపాలెం గ్రామస్థులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాష్ట్ర స్థాయి ఉషూ పోటీల్లో సత్తా

జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఏఎంఏఎల్ కళాశాల విద్యార్థులు

కొత్తూరు, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): రాజమహేంద్ర వరంలోని ఎస్‌కేవీటీలో కళాశాలలో ఈ నెల 13, 14 తేదీల్లో జరిగిన రాష్ట్ర స్థాయి ఉషూ పోటీల్లో ఏఎంఏఎల్ కళాశాలకు చెందిన ఎన్.తులసీరామ్, ఇలక్షిత్, ఎ.వరప్రసాద్ సత్తా చాటి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. జయబాబు తెలిపారు. వీరంతా ఈటానగర్, త్రిపురలో నవంబరులో జరగనున్న పోటీల్లో పాల్గొంటారన్నారు. వీరిని కళాశాల అధ్యక్షుడు శ్రీధరాల కృష్ణపేర్రాజు, కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, ఫిజికల్ డైరెక్టర్ కె.వి.ఎస్.నాయుడు, ఉషూ కోచ్ డి.హరీశ్ అభినందించారు.



జాతీయ స్థాయి ఉషూ పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల యాజమాన్య ప్రతినిధులు

8, 9 తేదీల్లో ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర మహాసభలు



సమావేశంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకులు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర ఐదవ మహాసభలు నవంబరు ఎనిమిది, తొమ్మిది తేదీల్లో అనకాపల్లిలో జరగనున్నాయని ఏపీ ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షప్రధాన కార్యదర్శులు కె.శాంతి, వి.సత్యవతి తెలిపారు. గురువారం స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నేషనల్ హెల్త్ మిషన్ ఏర్పడి 20 సంవత్సరాలు అయిందని, అప్పటి నుంచి ఆశా కార్యకర్తలు గ్రామీణ ప్రాంతంలో గర్భిణులకు, బాలింతలకు, ప్రజలకు వైద్య సేవలందిస్తున్నారన్నారు. ఈ మహాసభకు రాష్ట్రంలో అన్ని జిల్లాల నుంచి 300 మంది ప్రతినిధులు, ఆశా వర్కర్ల యూనియన్ అఖిల భారత నాయకులు హాజరవుతారని, దీనిని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో యూనియన్ జిల్లా కోశాధికారి ఈ.పార్వతి, కార్యదర్శి ఎం.సూర్యకళ పాల్గొన్నారు.

నమో..జోష్



ప్రధాని సభకు ముస్లిం మహిళలు

సభకు వేలాది బస్సులు ఇలా...

మోదీతో చంద్రబాబు, పవన్

సభలో ఉప్పొంగిన దేశభక్తి

సభలో టీడీపీ మహిళా నేతలు



'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరిట కర్నూలులో గురువారం జరిగిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పర్యటన విజయవంతమైంది. శ్రీశైలం మల్లికార్జున స్వామి, భ్రమరాంబికాదేవి అమ్మవార్లను దర్శించుకున్న అనంతరం ఆయన తిరిగి కర్నూలుకు చేరుకున్నారు. ప్రధానితో పాటు సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ రావడంతో కూటమి శ్రేణులు భారీగా తరలివచ్చాయి. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అభిమానులు, టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలతో సభాప్రాంగణం నిండిపోయింది. ఓర్వకల్లు మండలం కర్నూలు-నంద్యాల జాతీయ రహదారి పక్కన నన్నూరు రాగమయూరి వెంచర్‌లో ఏర్పాటు చేసిన ప్రధాని సభకు దాదాపు 3 లక్షల మందికి పైగా ప్రజలు తరలివచ్చారు. వేలాది వాహనాల్లో తరలి రావడంతో కర్నూలు కిక్కిరిసిపోయింది. ఇక సభావేదిక వద్ద తెలుగుదేశం పార్టీ యువత కదనోత్సాహం... జనసైనికుల ఆనందం.. బీజేపీ శ్రేణుల కోలాహలం.. వెరసి ప్రధాని సభ సూపర్ సక్సెస్ అయింది.

- కర్నూలు (ఆంధ్రజ్యోతి)



శివాజీ స్ఫూర్తి కేంద్రంలో మోదీ



పొలాల వెంబడి పరుగులు

షీలానగర్-సబ్బవరం హైవేకు పచ్చజెండా

... 5వ పేజీ తరువాయి

ఈ రహదారిని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.960 కోట్లు మంజూరయ్యాయి. షీలానగర్ నుంచి సబ్బవరం వరకూ ఆరు వరుసల్లో రహదారిని నిర్మించి అక్కడ జాతీయ రహదారికి అనుసంధానం చేస్తారు. అయితే ఈ పనులు ఇప్పటికే మొదలయ్యాయి. మరోవైపు షీలానగర్ నుంచి విశాఖపట్నం పోర్టు కనెక్టివిటీ కోసం నేషనల్ హైవే అథారిటీ ఇప్పటికే పనులు నిర్వహిస్తోంది. కాన్వెంట్ జంక్షన్ నుంచి ఆరు వరుసల మార్గాన్ని రూ.679 కోట్లతో చేపట్టింది. సరకు రవాణా వాహనాలు ఇకపై గాజువాక హైవే పైనుంచి నగరంలోకి రాకుండా, సబ్బవరం వద్ద కనెక్ట్ అయ్యే ఆరు వరుసల మార్గంలో షీలానగర్ వరకు వచ్చి, అక్కడి నుంచి విమానాశ్రయం పక్క మార్గంలో కాన్వెంట్ జంక్షన్ మీదుగా పోర్టుకు చేరుకుంటాయి. దీనివల్ల నగర ట్రాఫిక్‌పై ఒత్తిడి తగ్గుతుంది. ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గనుంది. సరకు రవాణా వాహనాలు 24/7 నడుపుకొనే వీలుంటుంది. ఇప్పటిలా ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు నగరంలోకి రాకుండా ట్రాఫిక్ ఆంక్షలు ఏమీ ఉండవు.

రైల్వే లైన్లు జాతికి అంకితం

విశాఖపట్నం నుంచి పొరుగు జిల్లాలకు కనెక్టివిటీ పెంచేందుకు రైళ్ల రద్దీని తట్టుకునేందుకు వీలుగా కొత్తవలస-విజయనగరం మధ్య నాలుగో లైన్ నిర్మాణానికి ప్రధాని శంకుస్థాపన చేశారు. దాంతో పాటు పెందుర్తి-నార్త్ సింహాచలం మధ్య రైల్వే ఫ్లైఓవర్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశారు. కొత్తవలస-కిరండూల్ మార్గంలో కొత్తవలస-బొడ్డవర, సిమిలిగుడ-గోరాపూర్ సెక్షన్ల మధ్య ఇప్పటికే డబ్లింగ్ పనులు పూర్తవ్వడంతో జాతికి అంకితం చేశారు. వీటి వల్ల ప్రయాణికులు, పర్యాటకుల కోసం అదనపు రైళ్లు నడిపే అవకాశం ఉంది. సరకు రవాణా కూడా సులభతరం కావడంతో పాటు వేగవంతం అవుతుంది.

రాజయ్యపేటకు త్వరలో కలెక్టర్

... 5వ పేజీ తరువాయి

సరికాదని ఆయన అన్నారు. ఇటీవల కొందరు నక్కపల్లి వద్ద జాతీయ రహదారిపై గంటల తరబడి బైఠాయించడం చట్టాలను అతిక్రమించడమేనని ఎస్పీ స్పష్టం చేశారు. రాజయ్యపేట వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో రోజూ 200 మంది వరకు స్థానికులు శాంతియుతంగా తమ నిరసనలు తెలుపుతున్నారని, అంతవరకు ఎటువంటి సమస్య లేదని, అయతే జాతీయ రహదారిపైకి వచ్చి రవాణా వ్యవస్థను స్తంభింపజేయడం సరికాదన్నారు. చట్టాలను అతిక్రమించే వారిపై క్రిమినల్ కేసులు నమోదుకాక తప్పదన్న విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ప్రస్తుతం రాజయ్యపేట, డీఎల్‌పురం, చందనాడ గ్రామాల్లో పోలీసు బలగాలు మోహరించి, కవాతు చేస్తున్నాయని, అంతమాత్రాన అక్కడ ఆందోళనకారులను భయపట్టే ప్రయత్నం కాదని ఎస్పీ స్పష్టం చేశారు. పోరాటాలు హింసాయుతంగా మారకుండా పోలీసు గస్తీ ఏర్పాటు చేశామన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా ఎటువంటి హింసకు తావులేకుండా చర్చలు జరగాలని ఆకాంక్షిస్తున్నామన్నారు. పోరాటాల ముసుగులో బయట వ్యక్తులు ఎవరైనా హింసకు ప్రేరేపిస్తే స్థానికులు వారి మాటలను నమ్మొద్దని ఎస్పీ కోరారు. పోరాటాల పేరుతో చట్టాలను అతిక్రమించే వ్యక్తులను గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తామని ఆయన తెలిపారు.

వరిపై పలు రకాల తెగుళ్లు

... 5వ పేజీ తరువాయి

మందును లీటరు నీటికి రెండు గ్రాములు లేదా ఎసిఫేట్ 1.5 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. వరిపైరు సుడిదోమ సోకినట్టయితే తొలుత యూరియా వాడకాన్ని తగ్గించి, పొలంలో ప్రతి రెండు మీటర్లకు 20 సెంటీమీటర్ల చొప్పున కాలిబాటలు తీసి, పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలన్నారు. సుడిదోమ నివారణ కోసం లీటరు నీటికి మెట్రోజైన్ 0.6 గ్రాములు లేదా డైనెటెఫ్యూరాన్ 0.4 గ్రాముల చొప్పున కలిపి పిచికారీ చేయాలని సూచించారు. పాముపొడ తెగులు నివారణకు ఆజాక్సిస్ట్రోబిన్ ప్లస్ టేబ్యుకొనజోల్ మందును లీటరు నీటికి 1.5 మి.లీ. చొప్పున కలిపి పిచికారీ చేయాలన్నారు. పొటాషియం లోపిస్తే ఎకరాకు 10-15 కిలోల పొటాష్ వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొండెంపూడి కేవీకే శాస్త్రవేత్తలు డాక్టర్ ఎన్.రాజ్‌కుమార్, డాక్టర్ ఎన్.సత్తిబాబు, డాక్టర్ ఎ.సౌజన్య, అనకాపల్లి డీఆర్‌సీ వ్యవసాయ అధికారి వి.తులసిమణి, స్థానిక ఏవో ఎ.కృష్ణవేణి పాల్గొన్నారు.

మద్యం విక్రయాల్లో పారదర్శకత

... 5వ పేజీ తరువాయి

స్ర్కీన్ మీద కనిపిస్తే నకిలీ మద్యంగా భావించాలి. ఎక్సైజ్ సిబ్బందికి, మద్యం దుకాణదారులకు, వాటిల్లో పని చేసే సిబ్బందికి ఎక్సైజ్ సురక్షా యాప్ వినియోగంపై అవగాహన కల్పించడానికి ఎక్సైజ్ ఉన్నతాధికారులు జూమ్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు. ఇదిలాఉండగా సురక్షా యాప్ స్కానింగ్ బీరుకి పనిచేయదు. బీరు సీసా మీద ఉన్న బార్ కోడ్‌ని స్కాన్ చేస్తే వివరాలు కనిపించవు. దీంతో నకిలీ బీరు అంటూ కొంతమంది సోషల్ మీడియా ద్వారా ప్రచారం చేస్తున్నారని, అందులో ఏమాత్రం నిజం లేదని ఎక్సైజ్ అధికారులు అంటున్నారు.

కూలిన పురాతన మిద్దె ఇల్లు

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక గవరపాలెం సంతోషిమాత దేవస్థానానికి అతి సమీపంలోని పురాతనమైన మిద్దె ఇంటి పైభాగం గురువారం రాత్రి ఆకస్మికంగా కూలిపోయింది. ఆ ఇంట్లో అద్దెకు ఉంటున్న పాలవలస వరలక్ష్మి కాలుకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ ఇల్లు దాడి గురునాయుడుకు చెందినది. ఆ ఇంటి పైభాగం కూలిపోయిన సమయంలో వరలక్ష్మి తప్ప ఇంకెవరు లేరు. లేకుంటే మిగతా వారు కూడా ప్రమాదానికి గురయ్యేవారని స్థానికులు తెలిపారు. జగన్నాథస్వామి ఆలయ మాజీ చైర్మన్ దాడి బుజ్జి సంఘటనా స్థలాన్ని సందర్శించి గాయపడిన మహిళను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

సచివాలయాలపై దృష్టి

... 5వ పేజీ తరువాయి

వాదన ఉంది. ఈ నేపథ్యంలో సచివాలయాల పర్యవేక్షణ బాధ్యత ఒక డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారికి అప్పగించాలని పంచాయతీరాజ్ శాఖ నిర్ణయించింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఆధీనంలో డిప్యూటీ ఎంపీడీవో విధులు నిర్వర్తించేలా పంచాయతీరాజ్ కమిషనరేట్ విధి విధానాలు రూపొందించింది. ఉమ్మడి జిల్లాలోని 39 మండలాల్లో 39 మంది డిప్యూటీ ఎంపీడీవోలను నియమించనున్నారు. ప్రస్తుతం అంతమంది డిప్యూటీ ఎంపీడీవోలు లేనందున పంచాయతీరాజ్ శాఖలో సీనియర్ అసిస్టెంట్లకు పదోన్నతి కల్పించనున్నారు. దీనికి సంబంధించి సుమారు 50 మందితో సీనియారిటీ జాబితాను పంచాయతీరాజ్ శాఖ అధికారులు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపారు. ప్రభుత్వ స్థాయిలో నిర్ణయం తీసుకున్న తరువాత అర్హులకు పదోన్నతులు ఇవ్వనున్నారు. గ్రామ సచివాలయాల పర్యవేక్షణ బాధ్యతను ఒక అధికారికి అప్పగించాలన్న పంచాయతీరాజ్ శాఖ నిర్ణయాన్ని ఉద్యోగులు స్వాగతిస్తున్నారు. ప్రస్తుతం సచివాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగులను ఆయా శాఖల అధికారులు పర్యవేక్షిస్తున్నారు. ఇక నుంచి ఆయా శాఖల అధికారుల అజమాయిషీ ఉన్నప్పటికీ ప్రత్యేకించి డిప్యూటీ ఎంపీడీవో స్థాయి అధికారిని నియమిస్తే పాలన గాడిలో పడుతుందని ఉద్యోగులు అంటున్నారు. కేవలం ఒక అధికారిని నియమించి వదిలేయకుండా ఆయన పరిధిలో సిబ్బందిని నియమించి జాబ్‌చార్టు రూపొందిస్తే ఫలితం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

క్రైం... crime news

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

అనకాపల్లి టౌన్, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): స్థానిక జలగలమదుం జంక్షన్ సమీపంలోని ఒక వ్యవసాయ బావిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం గురువారం లభ్యమైందని పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపారు. సౌత్-2 ప్రాంతంలో వీఆర్వో మజ్జి సూర్యనారాయణ అక్కడకు చేరుకొని స్థానికుల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీయగా, మృతుడి పోలికలు కనిపించకుండా కుళ్లిపోయి ఉందన్నారు. వీఆర్వో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ ఎస్‌ఐ సంతోష్‌కుమార్ కేసు నమోదు చేశారు. మృతుని శరీరంపై ఎరుపు రంగు హాఫ్ హ్యాండ్స్ టీషర్టు తప్ప మరే ఇతర దుస్తులు లేవని, అతని వయసు 45 నుంచి 50 ఏళ్ల మధ్య ఉంటుందని ఆయన తెలిపారు.

వ్యక్తి అదృశ్యం



చందిన నూకరాజు

పాయకరావుపేట, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): నక్కపల్లి మండలం డొంకాడకు చెందిన ఓ వ్యక్తి అదృశ్యంపై అతని అల్లుడు పాయకరావుపేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. గురువారం దీనికి సంబంధించిన వివరాలను ఆయన వెల్లడించారు. నక్కపల్లి మండలం డొంకాడకు చెందిన చందిన నూకరాజు గ్రామంలో వ్యవసాయ పనులు చేస్తుంటాడు. ఈ నెల 8న ఇంటి నుంచి వెళ్లిన అతను తిరిగి రాలేదు. బంధువుల ఇళ్ల వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోయింది. దీంతో అతని అల్లుడు కీర్తి వెంకట అప్పారావు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

రెవెన్యూ సిబ్బందికి డీఆర్వో ఇండెంట్

- కలెక్టర్‌కు విశాఖ ఆర్డీవో ఫిర్యాదు
- నెలవారీ నిత్యావసర సరుకులు తెప్పించుకుంటున్నారని ఆరోపణ

విశాఖపట్నం, అక్టోబరు 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా రెవెన్యూ అధికారి బీహెచ్ భవానీశంకర్‌పై విశాఖ ఆర్డీవో పి.శ్రీలేఖ గురువారం కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడం రెవెన్యూ వర్గాల్లో కలకలం రేపింది. డీఆర్ఓ తన ఇంటికి అవసరమైన నిత్యావసర సరుకులను సిబ్బంది ద్వారా తెప్పించుకుంటున్నారని ఆర్డీవో తన ఫిర్యాదులో పేర్కొన్నారు. విశాఖలో డీఆర్వో ఇంటితోపాటు శ్రీకాకుళంలో ఉన్న ఆయన కుటుంబం కోసం గాజువాక, పెందుర్తి తహశీల్దారు కార్యాలయాల సిబ్బందికి చెప్పి రూ.20 వేల చొప్పున సరుకులు తెప్పించుకుంటున్నారని ఆరోపించారు. ఇంకా సీతమ్మధార, పద్మనాభం తహశీల్దారు కార్యాలయాల్లో పనిచేసే సిబ్బందికి కూడా సరుకుల కోసం ఇండెంట్ పెడుతున్నట్టు తనకు సమాచారం ఉందని ఫిర్యాదులో ప్రస్తావించారు. చింతపండు, పసుపుకొమ్ములు, గోధుమపిండి, వంటనూనెలు, ముఖానికి రాసుకునే క్రీములు, బట్టల క్లిప్పులు వంటివి సరుకుల జాబితాలో ఉన్నట్టు ఆర్డీవో పేర్కొన్నారు. ఈ విధంగా చేయడం వల్ల రెవెన్యూ శాఖ ప్రతిష్ఠ దెబ్బతింటుందని, ఇంకా సిబ్బంది అవినీతికి పాల్పడతారని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ వ్యవహారంలో జోక్యం చేసుకోవాలని కలెక్టర్‌ను ఆమె కోరారు. కాగా పెందుర్తి మండలంలో అంబేడ్కర్ విగ్రహం తొలగింపు వ్యవహారంలో ఆర్డీవో సహా ముగ్గురికి కలెక్టర్ షోకాజ్ ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఫిర్యాదు కాపీ బయటకు రావడం గమనార్హం.

చికెన్ ధరలు

బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)

వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	545
విజయనగరం	549
శ్రీకాకుళం	549